సూర్య
దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 8 | డిసెంబర్ | 2024 | పేజీలు : 19




## వైభవంగా నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వల్లి దేవసేన కళ్యాణం



- పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించిన భక్తులు
- ప్రత్యేక పూజలు చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

8 లో

# దేశంలోనే ఆదర్శంగా టెక్స్‌టైల్ పార్కు



- అన్ని హంగులతో కాలనీ ప్రదేశంలో వసతులు
- బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది
- రానున్న రోజుల్లో ఆరు గ్యారెంటీలు... ఖచ్చితంగా అమలు చేస్తాం
- డైరెక్ట్ గా రూ.500 కే గ్యాస్ సిలెండర్ ఇచ్చే ఆలోచన చేస్తున్నాం
- 863 మంది భూ నిర్వాసితులకు లక్కీ డ్రా ద్వారా ప్లాట్ నెంబర్ల కేటాయింపు
- కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును పరిశీలించిన మంత్రి
- ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

గీసుగొండ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో ఎక్కడా లేనివిధంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో మోడల్ కాలనీ ఏర్పాటు చేస్తామని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ భూ నిర్వాసితుల లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.శనివారం గీసుగొండ మండలం శాయంపేటలో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పైలాన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన శాఖ ఆధ్వర్యంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రాథమిక మిగతా 2లో..



## డీజిల్ కుంభకోణంలో కిందిస్థాయి ఉద్యోగి బలి

- అధికారుల ఒత్తిడితో చేయని తప్పుకు కోల్పోయిన ప్రాణం
- మృతదేహంతో కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన బంధువులు
- ధర్నాతో దిగొచ్చిన మున్సిపల్ అదనపు కమిషనర్



8 లో

## విశ్రాంత ఉద్యోగి హత్య కేసును చేదించిన పోలీసులు



- వివరాలు వెల్లడించిన వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్

8 లో

## వైభవంగా ప్రారంభమైన సుబ్రహ్మణ్య షష్టి జాతర

- శివ నామ స్మరణల మధ్య బయలు దేరిన బోనం
- షష్టి జాతర బోనం పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి సతీమణి రేవూరి సునంద

2 లో



## విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



గీసుగొండ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటలో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎం.ఎల్.సి బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ ,డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ



తరిగొప్పుల డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం గా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తరి గొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరంతల వీరన్న అన్నారు అక్క రాజు పల్లి గ్రామం నుండి అమ్మాపూర్ గ్రామానికి బీటీ రోడ్డు మం జూరు చేయించినందుకు గాను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి అక్క రాజు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరంతల వీరన్నతోపాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు రైతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి విషయం పట్ల వీరన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల కోసం పనిచేసే పార్టీ అని ఎల్లవేళలా రైతుల సంక్షేమము, ప్రజల సంక్షేమం కోసమే అహర్నిశములు శ్రమించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు గతంలో తెరాస ప్రభుత్వం వారి కార్యకర్తలకు ముఖ్య నాయకులలు తప్ప మిగతా వారికి చేసింది ఏమి లేదని గత ప్రభుత్వాన్ని వారి విమర్శించారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు



శాయంపేట, డిసెంబర్ 07,( సూర్య న్యూస్) : మండల కేంద్రంలోని శ్రీ శివమార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో శనివారం సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్తా రాజ్ కుమార్ వేదమంత్రోచ్చారణల మధ్య నాగేంద్ర స్వామికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు సుబ్రహ్మణ్య షష్టి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఆదర్శంగా టెక్స్ టైల్ పార్కు

### స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలకు,యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

### 50 గజాలు ఉన్న భూ నిర్వాసితులకు 25 గజాలు కలిపి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

### 15 కోట్ల38 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి..

ఆరోగ్య కేంద్రం భవనాన్ని, 863 ఆర్ఎన్ఆర్ లేఔట్ ప్లాట్ల లేఅవుట్ ను, 58 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణ పనులకు,10 కోట్ల రూపాయల వ్యయంతో ఎమ్మెస్సీమీ పార్క్ (మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్) లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకు,పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో సంగెం మండలం లోహిత నుండి గోపనపల్లి గ్రామం వరకు 4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివి ధంగా టెక్స్ టైల్ పార్క్ ఆ ఆవరణలో భూ నిర్వాసితులకు కేటాయించిన 863 ఇండ్లతో అన్ని హంగులతో మోడల్ కాలనీ ఏర్పాటు చేస్తామని ,దేశంలో ఆదర్శంగా ఉండే విధంగా రూపొందిస్తామని పేర్కొన్నారు .నిబంధనల ప్రకారం 75 గజాలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లు మంజురవుతాయని, భూ నిర్వాసితులకు కొందరికి 50 గజాలు మాత్రమే ఉండటం తో వారికి 25 గజాలు కలిపి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. మహిళలకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వాటికోసం స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎలాంటి ఇబ్బందులు రూ. 500 కే డైరెక్ట్ గ్యాస్ సిలిండర్ ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.బీఆర్ఎస్



ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని, వారు చేసిన అప్పులను సరిదిద్దుకుంటూ వస్తున్నామని,ఆర్థిక వ్యవస్థ గాడిలో పెడుతున్నామని, రానున్న రోజుల్లో ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు పరుస్తామని అన్నారు.విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచామని,పేదవారికి అండ గా ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.రైతు సోదరులకు తరుగు లేకుండా క్వింటాలకు 500 బోనస్ అందిస్తున్నామని,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వైద్య సదుపాయాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూ నిర్వాసితులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారని,863 మంది భూ నిర్వాసితులకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. ఈనెల 25 లోపు ప్లాట్ పనులు ప్రారంభించి రెండు,మూడు నెలల్లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ నాగేశ్వరరావు,నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తహశీల్దార్ రియాజుద్దిన్,ఎంపిడిఓ కృష్ణవేణి,నాయకులు చాడ కొమురా రెడ్డి, భీమగాని సౌజన్య, తుమ్మనపల్లి శ్రీనివాస్,ధూపాకి సంతోష్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా ప్రారంభమైన సుబ్రహ్మణ్య షష్టి జాతర

పరకాల, డిసెంబర్ 07, సూర్య న్యూస్, పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సుబ్రహ్మమణ్య షష్టి జాతర ఉత్సవాలు శనివారం అంగ రంగ వైభవంగా ప్రారం భమైనాయి. ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ ఇంటి నుండి భక్తుల శివ నామ స్మరణల మధ్య బోనం ను తీసుకొని బయలు దేరడంతో జాతర ప్రారంభమైంది. కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. షష్టి జాతర బోనం పూజ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రేవూరి సునంద షష్టి జాతర బోనం పూజ





కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సతీమణి రేవూరి సునంద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి , పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునిగలవీడు పూర్వ విద్యార్థి దుండి అశోక్‌కు డాక్టరేట్





నర్సింహులపేట డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్. మునిగల వీడు పూర్వ విద్యార్థి దుండి అశోకు డాక్టరేట్. చిన్న గూడూరు మండలం పగుడిపల్లి గ్రామంలో ఒక నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన దుండి అశోక్ అమ్మ మ్మ తాతల గ్రామమైన నర్సింహు లపేట మండలం బొజ్జన్నపేట గ్రామంలో ఉంటూ మునిగలవీడు గ్రామం లో విద్యాభ్యాసం పదవ తరగతి వరకు పూర్తి చేసి పై చదువులు వరంగల్, హైదరాబాదులో పూర్తి చేశాడు. ప్రస్తుతం దుండి అశోక్ వరంగల్ లో ని గీసుగొండ ప్రభుత్వ మోడల్ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న దుండి అశోక్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ డిపార్టుమెంటు దళిత సాహిత్యం లో డాక్టరేట్ ను ప్రకటించింది. నరేటివ్స్ అఫ్ రెసిస్టెన్స్ ఎ స్టడీ అఫ్ ఐడియాలజీ అండ్ సోషల్ క్రిటిసిజం ఇన్ ధ సెలెక్ట్ షార్ట్ స్టోరీస్ అఫ్ గోగు శ్యామల అండ్ జూపాక సుభద్ర అనే పరిశోధన గ్రంధానికి డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివెర్సిటీ వైస్ ఛాన్సలర్ ఒక ప్రకటనలో తెలిపారు అశోక్ ఈ పరిశోధన ప్రొఫెసర్ బి . అశోక్ పర్యవేక్షణ లో పూర్తి చేశారు . ఇంతకు మునుపే 2013 లో దేశం లోని ప్రతిష్టాత్మకమైన ఇఫ్లూ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ ట్రాన్సలేషన్ స్టడీస్ లో అశోక్ రాసిన సిద్ధాంత గ్రంధానికి మాస్టర్ అఫ్ ఫిలాసఫీ ని అవార్డు చేసింది. ఈ విషయం లో ఆరట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం గారు మరియు మోడల్ కాలేజ్ ప్రిన్సిపాల్ బయ్యా సునీత గారు దళిత మహిళా రచయితల మీద పరిశోధన చేయటం ప్రశంశనీయం అని అభినందించారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బే షరతుగా క్షమాపణ చెప్పాలి



గణపురం రూరల్, డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య:షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ సామాజిక వర్గం పట్ల మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కె.టి.పి.పి వెలమ ఉద్యోగులు శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ పరమైన ద్వేషం ఉంటే వారితో తేల్చుకోవాలి తప్ప ఇలా కుంచిత మనస్తత్వంతో మాట్లాడకుండా రాజ్యాగభద్దమైన పదవిలో చట్ట సభల్లో కులాలకు, మతాలకు అతీతంగా ప్రజందరి తరుపున ఉండాల్సిన వ్యక్తులు ఇలా మాట్లాడటం సిగ్గుచేటని భవిషత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనగంటి. శ్రీపాల్ రావు, గుజ్జ. వేణు గోపాల్, పోలసాని.రవీందర్ రావు, రసమడుగు.లక్ష్మణ్ రావు, లింగంపల్లి. రాజేశ్వర్ రావు, అజయ్, వీరమనేని. నర్సింగ రావు,రసమడుగు. దేవేందర్ రావు, పేరాల. సురేందర్ రావు,సాకేత్, పొనగంటి. తిరుపతి రావు, ఓరుగంటి. మాధవ రావు,గుజ్జ. జలపతి రావు, ఎర్రబెల్లి. సుధాకర్ రావు,సంపెల్లి. గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ నూతనంగా ఎన్నికైన మార్కెట్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

మహబూబాబాద్,డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్స్ నందు నూతనంగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం 10:00 గంటలకు కార్యక్రమం కలదని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రివర్యులు అనసూయ (సీతక్క) విచ్చేస్తున్నారు. కావున మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కోరారు.

## శ్రీశైలంమల్లన్న సన్నిధిలో ఉమా మహేశ్వర సేవా సమితి సభ్యులు



గణపురం రూరల్ డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి సభ్యులు శ్రీశైలం శ్రీ మల్లికార్జున భ్రమరాంబిక దేవాలయంలో మూడు రోజులపాటు తమ సేవలను అందించినట్లు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్అన్నారు. ఆలయ సేవ నిర్వాహకులు శ్రీ లక్ష్మీ పర్యవేక్షణలో మూడు రోజులు సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రవీందర్, పనికేల శివకృష్ణ, బండి రాజు, పనికేల వసంత, ఆకుల స్వర్ణలత, పాలకుర్తి పద్మ, పోశాల రాజక్క, బండి సంయుక్త ,గంపల మమత, అరుణ ,తిరుమల, శారదా తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఏసిపి గా సి. సతీష్ బాబు




పరకాల, డిసెంబర్ 07 ,సూర్య న్యూస్: పరకాల ఏసీపీగా సి. సతీష్ బాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చెయ్యగా శనివారం సి. సతీష్ బాబు పరకాల ఏసిపి గా బాధ్యతలు చేపట్టారు.

## తండా రామచంద్రు వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



మహబూబాబాద్,డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాద్ మండలంలోని మూడు గ్రామ సిపిఐ పార్టీ సీనియర్ నేత రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తండా రామచంద్రు వర్ధంతి సభ శనివారం స్థూపం దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదానం చేసిన అందరికీ సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సావిత్రి మాట్లాడుతూ తండా రామచంద్ర సేవలు మరువలేవని ఆయన స్పూర్తితో వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటుదాం అని అన్నారు. తండా రామచంద్రు మంచి కార్యకర్తగా ఉన్నారని, మహబూబాబాద్ మండలంలో తండా రామచంద్ర స్పూర్తితో వేలాది మందికి ఇంటి స్థలాలు ఇచ్చినమని, ఆయన ఆశయాలు కొనసాగిస్తామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నితీష్, కిరణ్ సురేష్, సిపిఐ మండల కార్యదర్శి తండా రామచంద్రు కుమారులు తండ సందీప్, సతీష్, సిపిఐ గ్రామ కార్యదర్శి పోలగాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శి తేజావత్ శ్రీనివాస్, నేతలు మరియమ్మ, అరుణ, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎంపీటీసీ మిట్ట కంటి రామిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల నేత వేముల కృష్ణ, ఈ కార్యక్రమంలో మునీందర్, గురు స్వామి, విజయ్, సాయి, ఎస్కే నౌషిన్, దినేష్ రెడ్డి బాషికాల రాజు రెడ్డి, గుణగట్టి శేఖర్, తేజావత్ వినయ్, విజయ్, ప్రశాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

### క్రీడలను ప్రారంభించిన జిల్లా యువజన క్రీడల అధికారి రఘు



గణపురం రూరల్, డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు మండలంలో శనివారం ప్రారంభమయ్యాయి.జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో పండుగ వాతావరణంలో సీఎం కప్ 20 24 క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా అధికారి సిహెచ్ రఘు తెలిపారు. జిల్లాలోని చెల్పూర్ పెద్దా పూర్ గణపురం గ్రామాల్లో గ్రామస్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు హెడ్మాస్టర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయిలో పాల్గొంటారని రఘు ఈ సందర్భంగా తెలిపారు.

## పరకాల కోర్టు ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు





పరకాల, డిసెంబర్ 07, సూర్య న్యూస్: పరకాల కోర్టు ను శనివారం హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు సినియర్ సివిల్ జడ్జ్ క్షమాదేశ్ పాండే తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెండెల భద్రయ్య , న్యాయవాదులు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెండెల భద్రయ్య పరకాల కోర్టు లోని సమస్యలు, కోర్టు ప్రాంగణంలోని సమస్యలను ప్రధాన న్యాయమూర్తికి వివరించారు. కార్యక్రమంలో పరకాల జూనియర్ సివిల్ జడ్జ్ శాలిని లింగం , పరకాల ఏజిపి లక్కం శంకర్, న్యాయవాదులు చంద్రమౌళి, ప్రవీణ్, విక్రమ్, రమేష్, సురేష్, రవికుమార్ తదితరలు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జిల్లా కేంద్రంలో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 07 మేజర్ న్యూస్:విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజాపాలన,ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 7వ రోజు జిల్లా కేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, డీఈఓ రాజేందర్, కౌన్సిలర్లుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయక శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు విద్యార్థులు పట్టుదల తో, ఇష్టంగా చదవాలని, ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. శాస్త్రీయ దృక్పథమే సమాజాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకుపోగలదన అయన పేర్కొన్నారు.







ఉపాధ్యాయులు సాధించలేనిది ఏదీ లేదని, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాల ఉన్నతమైనదని తెలిపారు. రానున్న వారం రోజుల్లో వసతి గృహ విద్యార్థులకు దాదాపు 10 వేల మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ, అలాగే వేడినీళ్ల సౌకర్యం అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. వసతి గృహాలు ప్రయివేటు భవనాల్లో నిర్వహించడం వల్ల అక్కడక్కడ కొన్ని సమస్యలు వస్తున్నాయని రానున్న రోజుల్లో ప్రభుత్వ భవనాల్లోకి మార్చనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కాలంలో పాలకులుగా కాకుండా ప్రజలకు సేవకులుగా జవాబుదారి తనంగా పని చేశామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు పేద విద్యార్థులను కొంతమందిని దత్తత తీసుకుని ఉచితగా విద్యను అందించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాను శాస్త్రీయ మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు.ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు, క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సైన్స్ ఫేర్ లో విద్యార్థులు దేశానికి ఉపయోగపడే ఇన్నోవేషన్లు తయారు చేయాలని అన్నారు.ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు నిర్వహణ వల్ల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ఇన్నోవేషన్ అంశాలు ప్రజలకు ఉపయోగపడేలా వినియోగిస్తామని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్సు రంగాలలో రాణించాలని సూచించారు. ఇక్కడ గెలుపొందిన విజేతలను రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో 57 ఇన్స్పైర్ ఎగ్జిబిషన్లు, 300 లకు పైగా సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. 8 నుండి 10 తరగతి విద్యార్థులకు సీనియర్ విభాగంలోను, 6,7 తరగతుల విద్యార్థులకు జూనియర్ విభాగంలో ప్రదర్శన లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను వీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, కౌన్సిలర్లు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఓటరు జాబితాను తయారు చేయాలి

### ఓటరు జాబితా పరిశీలకురాలు అయేషా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉందని ఎలాంటి పొరపాటు కు ఆస్కారం లేకుండా పరిపూర్ణమైన ఓటరు జాబితా తయారు చేయాలని ఓటరు జాబితా పరిశీలకురాలు అయేషా మస్రత్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఓటరు జాబితా రూపకల్పన, ఫారం 6, 7 , 8 పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మతో కలిసి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 8 మండలాలలో 317 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వాటిలో మొత్తం 2,77,435 మంది ఓటర్లున్నట్లు తెలిపారు. వీరిలో 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన 4,317 మంది నూతన ఓటర్లుగా నమోదయారని తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా 1.1.2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. నూతన ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, మరణించిన వ్యక్తుల పేర్లు తొలగింపు పక్రియలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రతి ఫైల్ జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గత నెల 9, 10 , 23, 24 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఓటరు జాభితా అందుబాటులో ఉంచడంతో పాటు నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మంగీలాల్, ఎన్నికల సెక్షన్ డిటీలు అబ్బాస్, ఇమామ్, అన్ని మండలాల తహసిల్దారులు, పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభని గుర్తించేందుకే క్రీడా పోటీలు



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 07 ,మేజర్ న్యూ సూర్య: గ్రామీణ స్థాయి క్రీడాకారులలో ఉండే ప్రతిభ ని గుర్తించి ప్రోత్సాహం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు . శనివారం ప్రారంభమైన సీఎం కప్ పోటీలను పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించిన పోటీలకు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి మొదలైన సీఎం కప్ పోటీలలో అన్ని క్రీడల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చూపించి రాష్ట్ర స్థాయికి చేరుకోవాలని తెలిపారు. అక్కడ కూడా వివిధ పోటీలలో గెలిచి జిల్లాకి మంచి పేరు తీసుకరావాలన్నారు. నేటి నుండి రేపటి వరకు గ్రామ పంచాయతీల్లో, 10 నుంచి 12వ తేదీల్లో మండలాల్లో, 7 నుంచి 9 మునిసిపాలిటీలో, 16 నుంచి 21వ తేదీల్లో జిల్లా స్థాయిలో, 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో రన్నింగ్, లాంగ్ జంప్, యోగ,పుట్ బాల్, బాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్ బాల్,కోకో కబడ్డీ, స్విమ్మింగ్, చెస్,జుడో మొదలగు క్రీడలను నిర్వహిస్తున్నరని తెలిపారు . క్రీడాకారులకు ఈ పోటీలు మంచి అవకాశం అని పేర్కొన్నారు. ఒకటో, రెండో క్రీడలకే పరిమితం కాకుండాప్రతీ ఆటలలో పాల్గొని తమ ప్రతిభని చూపెట్టాలన్నారు.



పోటిల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరికి పార్టీసీపేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని, వివిధ సందర్భాలలో విద్యార్థులకు ఈ సర్టిఫికెట్ ఎంత గా ఉపయోగ పడుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను కలెక్టర్ పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి కాసేపు వారి ఆట తీరును వీక్షించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రౌండ్ ని ఎప్పటి కప్పుడు నున్నగా చేయాలనీ, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ జమున, మున్సిపల్ కమిషనర తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

**ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**

దేవరుప్పుల డిసెంబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య): గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలో భాగంగా క్రీడాకారులను అభినందిస్తూ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకు





రావాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడాకారులతో మమేకమై కబడ్డీ ఆడగా, వారిలో మరింత స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించారు. నేటి నుంచి జనవరి 2 వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అన్ని రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పెద్దమడూర్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ మహిపాల్ రెడ్డి ఎంపిడిఓ లక్ష్మీ నారాయణ ఎంపీఓ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను వెంటనే ఆపి వేయాలి

**హిందువులకు రక్షణ కల్పించాలి**

**భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు**

**హిందు ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో పరకాలలో ర్యాలీ**



పరకాల, డిసెంబర్ 07, సూర్య న్యూస్: బంగ్లాదేశ్లో హిందువుల పై దాడులు ఆపి వేసి హిందులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం పరకాల పట్టణంలో హిందు ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో పరకాలలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెం టర్ నుండి బస్ స్టేషన్ మీదుగా శక్తి స్థల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మాట్లాడుతూ దేశంలోని హిందువులంతా మొ ద్దు నిద్ర వీడి ఐక్యం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. హిందు జాతి సంఘటితం కాకపోతే భవిష్యత్ లో బంగ్లాదేశ్ లో జరిగే దాని కంటే ఎక్కువ దుర్మార్గాలు చవి చూడాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షణ సమితి కన్వీనర్ పల్నాలి సతీష్, కో కన్వీనర్ పావుశెట్టి శేషు , ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ కొడకండ్ల శ్రీకాంత్, దుర్గా వాహిని మహిళ ప్రముఖ్ సుమలత, బిజేపి కౌన్సిలర్లు ఆర్ పి జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, బెజ్జంకి పూర్ణచారి , అవోపా గౌరవ అధ్యక్షులు , ప్రముఖ డాక్టర్ నాగబండి విద్యాసాగర్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రమణ్యా స్వామిని దర్శించుకున్న కామిడి సతీష్ రెడ్డి

పరకాల ,డిసెంబర్ 07, మేజర్ న్యూస్ సూర్య:హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ సుబ్రహ్మణ్య జాతర షష్టి సందర్భంగా శనివారం ఆలయాన్ని తెలంగాణ సామాజిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, వారి మిత్ర బృందం తంగళ్ళపల్లి కుమారస్వామి వేల్పుల రాజు, పైడిపాల రమేష్, కందిమల్ల భరత్ లు సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఆలయంలోని మేదా దక్షిణామూర్తి కి, కుంకుమేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సతీశ్ రెడ్డి మాట్లాడుతూ షష్టి జాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. సుబ్రహ్మణ్య స్వామి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు.



# అంతర్జాతీయ కీర్తి ప్రతిష్టలు పొందిన అగ్రజుడు అంబేద్కర్

**ప్రపంచంలోని ప్రతి దేశంలోఅంబేద్కర్ రాసిన సిద్ధాంతం ఉంది**

**కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు**

నెల్లికుదురు డిసెంబర్ 7 మేజర్ న్యూస్(సూర్య) అంతర్జాతీయకీర్తి ప్రతిష్టలు పొందిన మేధావి అగ్రజుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కెవిపిఎస్ తెలంగాణరాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు.శనివారంమండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని బహుజనచైతన్యఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతహసిల్దార్ కే రాజు,ఎస్సై చిర్ర రమేష్ బాబు,కెవిపిఎస్ తెలంగాణ కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు పాల్గొనినేటి యువతరానికి రాజ్యాంగంపైఅవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చిన నాటికేడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విజ్ఞానం గురించి ప్రపంచ దేశాలకు తెలిసిపోయింది అని,మన దేశంలో మాత్రంకుల నాయకునిగా ఉపకుల నాయకుడిగామిగిలిపోయాడని చింతించారు. ప్రపంచం



లో ఉన్నటువంటి 230 దేశాలు అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటిస్తున్నాయని,ఆయనతన పిల్లలను చంపుకొనిదేశ పిల్లల భవిష్యత్తు కోసం కొవ్వొత్తుల



కరిగిపోయాడనిఅన్నారు.దేశానికి అవసరమైన నియమ నిబంధనలతో కూడిన రాజ్యాంగాన్ని రాయడం కోసం ఒక మేధావి కోసంవెతుక్కుంటూఆస్ట్రేలియాకు వెళ్లిన మహాత్మా గాంధీనీ,మీ దేశంలోనేఅపారమైన మేధా సంపత్తి కలిగి ఉన్నగొప్పవ్యక్తిబాబా సాహెబ్ అంబేద్కర్ అనడంతో,భారత రాజ్యాంగం అంబేద్కర్ చేత రూపుదిద్దుకుందని అన్నారు.భారతదేశంలోనిఏ గ్రంధాన్ని చదివినా చదవకపోయినా భారత రాజ్యాంగాన్నిచదివి ముందు తరాలకువె



లుగు చూపాలని అన్నారు.ఇంత గొప్ప వేదికగావివిధ కుల సంఘాలనాయకులతో కలిసిరాజ్యాంగ విలువలనునిలబెట్టే విధంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పద్మ,నిర్వాహకులు మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్,బహుజన చైతన్య ఐక్యవేదిక సభ్యులువరిపెల్లి ఉప్పలయ్య, పెరుమాండ్ల బాబు,కుమ్మరి కుంట్ల మౌనేందర్,తూళ్ళనితిన్,మాధురి ప్రశాంత్, బాలాజీ నాయక్,కొప్పు శ్రీను,దండెంపెల్లి సైదులు,ఈసంపల్లి సైదులు, నాయకులుఎండి రెహమాన్,చిర్ర శ్రీనివాస్,దండెంపెల్లి వెంకట సాయిలు, ఆకుల కొమురయ్య,హెచ్ రవి,వేణు,ఆదర్శ పాఠశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలఉపాధ్యాయ బృందం,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మ విశ్వాసం తో ముందుకు వెళ్లాలి

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీను మర్యాదపూర్వకముగా కలిసిన గ్రూప్ ఫోర్ అభ్యర్థులు

మహబూబాబాద్, డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కు ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చి జిల్లా పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయడం జరిగింది. ఇందులో 13 మంది గ్రూప్ -ఐవీ పోటీ పరీక్ష రాసి సెలెక్ట్ అయ్యారు వారు శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీను మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఒకసారి ఉద్యోగం వచ్చాక అంతటి తోనే ఆగిపోకూడదు అని అన్నారు. ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలి అని అన్నారు. ఇంకా పై స్థాయి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఉండాలి అని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ అనిల్, గ్రూప్ -ఐ౧ లో సెలెక్ట్ అయినా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగెల్లి ముఖేష్‌కు ఘన సన్మానం

### మాజీ యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్, నూతన కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్





నర్సింహులపేట డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్: యూత్ కాంగ్రెస్ మండల కమిటీ లోకి అధికారికంగా విచ్చేసిన బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ముఖేష్ ను మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ సమక్షంలో నూతన అధ్యక్షులు శ్రీకాంత్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాస యాకన్న, రేఖ అనిల్, నిమ్మల శ్రీను, మెరుగు నరేష్, యాదగిరి, ఉపేందర్ కాంగ్రెస్ యువ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### వెలమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 07 మేజర్ న్యూస్: వెలమ సామాజిక వర్గం పై అనుచిత వ్యాఖ్యలు చేసినషాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ రావు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా వెలమ సంఘం నాయకులు శనివారం డిమాండ్ చేశారు. శంకర్ వ్యాఖ్యలను నిరసిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ మనోహర్ రావు ఆధ్వర్యంలో అన్ని మండలాల నుంచి 300 మంది సభ్యులు జిల్లా కేంద్రంలో






చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్నా నిర్వహించి ఎమ్మెల్యే శంకర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు మొకిరాల తిరుపతి రావు ప్రధాన కార్యదర్శి జనగాం కరుణాకర్ రావు వైస్ ప్రెసిడెంట్ శ్రీ పుల్లూరి బాబురావు అయిలినేని నవీన్ కుమార్ యాదగిరి రావు యంపిపి మలహల్ రావు రవీందర్ రావు కనుపర్తి రేగొండ లింగంపల్లి ప్రసాద్ రావు గూడెప్పల్లి కొడవటంచ గుడి మాజీ చైర్మన్‌కొలుగూరి రాజేశ్వరరావుజాయింట్ సెక్రటరీ తీగెల అశోక్ రావు వీరమనేని సుధాకర్ రావుప్రచార కార్యదర్శి కొలుగూరి సంజీవరావు తదితరులు పాల్గొనగా జిల్లా కార్యవర్గం సభ్యులు పోలుసాని లక్ష్మి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో మా జీవితాలు ఆగమయ్యాయి

### మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల ధర్నా

### ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆటో ల బంద్

గణపురం డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: మహాలక్ష్మి పథకంతో మా బతుకులు రోడ్డు న పడ్డాయని గణపురం కాకతీయ ఆటో యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆటోల బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బతుకులు మారుతాయని అనుకుంటే మహాలక్ష్మి పథకం తో రోడ్డున పడ్డా మన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి





చేశామని కానీ ఈరోజు మా పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఫ్రీ బస్సు ప్రయాణంతో ఆటోలో ఎవరు ఎక్కడం లేదని దీంతో ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నామని అన్నారు. తమ కుటుంబం గడవలేని పరిస్థితిలో ఉందని కనీసం ఆటోల ఫైనాన్స్ చెల్లించ లేకపోవడంతో పాటు ఇండ్ల కిరాయి కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా తమకు గౌరవ వేతనంగా ప్రతినెల 12 వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయఆటో యూనియన్ గణపురం అధ్యక్షులు రామగిరి సంపత్ ఉపాధ్యక్షులు,మోష సభ్యులు టి రమణ,పి గోపి, కే రమేష్, జానయ్య,అజయ్, శంకర్, లక్ష్మణ స్వామి,గండి స్వామి, సుధాకర్, కొమురయ్య, ఐలయ్య, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిబాబా దేవాలయం 15వ వార్షికోత్సవం

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

### అయ్యప్ప మాలాధారణ భక్తుల పూజలు మహా అన్నదానం



గణపురం డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయంలో శనివారం 15వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు వినయ్ కార్యక్రమాలను ప్రారంభించగా ఆలయ ధర్మకర్తలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ





దంపతులు దుగ్యాల. ఆగమరావు అమృతమ్మ నారాయణరావు. స్వరూప రామచంద్రరావు రేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారణ భక్తులు అభిషేకంలో పాల్గొన్నారు. వార్షికో త్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీపతి శశిధర్.వసుధ దంపతులు గణపురం మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన. ఓదేలు.పద్మ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి సమావేశపు హాలు లో ఇందిరమ్మ మొబైల్ యాప్



వినియోగం, సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎలాంటి. పొరపాటు కు తావు లేకుండా లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచా యతీలు, మున్సిపాల్టీలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని సూచించారు.ఈ అవగాహన సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఆర్డిఓ మంగిలాల్ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి హత్య కేసును చేదించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్



వరంగల్ క్రైం డిసెంబర్ 7 సూర్య న్యూస్ : విశ్రాంతి ఉద్యోగి హత్య కేసును పోలీసులు ఛేదించారుఈనెల మూడవ తేదీ ఉదయం రంగంపేట లోని ఓ కారులో మృతదేహం లభ్యం కావడంతో కేసు నమోదు చేసుకున్న వరంగల్ డివిజన్ పోలీసులు అంతకుడిని అరెస్టు చేశారు. హత్యకు సంబంధించి వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ విశ్రాంత ఉద్యోగి వెలిగేటి రాజా మోహన్ హనుమకొండ రెవెన్యూ కాలనీలో నివాసం ఉంటుండగా ములుగు జిల్లా మంగపేటకు చెందిన జక్కుల శ్రీనివాస్ పరిచయం కావడంతో కొద్దికాలంగా సాహవాసం చేశారు. మృతుడు రాజా మోహన్ ఒంటరిగా ఉండడంతో సహజీవనం కోసం ఓ మహిళను వివాహం చేసుకుంటానని జక్కుల శ్రీనివాస్ తో తెలుపగా ఇదే అదునుగా భావించిన జక్కుల శ్రీనివాస్ తన వ్యాపారం కోసం వెలిగేటి రాజా మోహన్ ని ఐదు లక్షల రూపాయలు అప్పుగా అడిగినట్లు తెలిపారు. ఈ క్రమంలో వీరిద్దరూ కలిసి రెండు నెలలుగా మద్యం సేవించగా, డబ్బుల కోసం రాజా మోహన్ ని ఇబ్బంది పెట్టగా ప్రస్తుతం డబ్బులు లేవని రాజమోహన్ తెలుపడంతో ఆగ్రహంతో రోకలి బండతో తలపై బలంగా కొట్టడంతో రాజా మోహన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. మృతి చెందిన రాజా మోహన్ ను తాళ్లతో కట్టి ఓ కారులో బంధించి నగరంలోని రామన్న పేటలో అర్ధరాత్రి వదిలి వెళ్లాడని తెలిపారు. ఈ హత్యపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అంతకున్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.

## వైభవంగా నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

# వల్లి దేవసేన కళ్యాణం

### పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించిన భక్తులు

### ప్రత్యేక పూజలు చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

గీసుగొండ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ప్రసిద్ధమైన ఉకల్ శ్రీనాగ సుబ్రమణ్య స్వామి- వల్లి దేవసేన కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం నుండే స్వామి వారికి పలు అభిషేకాలు, అర్చనలు చేశారు.భక్తులు చుట్టుపక్కల జిల్లా నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించారు.ఈ సందర్భంగా డాక్టర్ సముద్రాల సుదర్శనా చార్యులు మాట్లాడుతూ నాగేంద్ర స్వామి సహిత వల్లి దేవసేన కళ్యాణం కన్నుల పండుగగా జరిగిందని,ఊకల్ నాగేంద్ర స్వామిని దర్శిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని, దోషాలు తొలగిపోతాయని తెలిపారు.నాగేంద్ర స్వామీకళ్యాణం సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి,వర్ధన్నపేట ఎంఎల్ఏ కే.ఆర్ నాగరాజు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



ఆలయ చైర్మన్ బాబు రావ్ అన్ని ఏర్పాట్లు చేశారు.





## డీజిల్ కుంభకోణంలో కిందిస్థాయి ఉద్యోగి బలి

### అధికారుల ఒత్తిడి తో చేయని తప్పుకు కోల్పోయిన ప్రాణం

### మృతదేహంతో కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన బంధువులు

### ధర్నాతో దిగొచ్చిన మున్సిపల్ అదనపు కమిషనర్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్7 మేజర్ న్యూస్(సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం లో చేయని తప్పుకు పారిశుద్ధ్య కార్మికుడు బలైయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పారిశుద్ధ్య కార్మికుడి మృతదేహంతో కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కార్యాల యంలో పారిశుద్ధ కార్మికుడిగా పని చేస్తున్న క్రమంలో గ్రేటర్ వరంగల్ లోని పారిశుద్ధ్య వాహనాలకు సంబంధించిన డీజిల్ కుంభకోణంలో నిందితునిగా పీహెచ్ వర్కర్ కనకం రఘు ను బదిలీపై వెళ్లిన అప్పటి జిడబ్ల్యూఎంసి కమిషనర్ సస్పెండ్ చేశారు. దీనితో డీజిల్ కుంభకోణంలో కనకం రఘు ను అన్యాయం






గా బలి చేశారని ,అతను కేవలం వాచ్ మెన్ పాత్ర పోషించారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ కుంభకోణంలో పెద్దస్థాయి అధికారులు చేసిన తప్పులకు కిందిస్థాయి ఉద్యోగి బలి అయ్యాడని బంధువులు తమ గోడును వెళ్లబుచ్చారు. ఇటీవలే కోర్టు సైతం అనుకూలంగా తీర్పును ఇచ్చినప్పటికీ మున్సిపాలిటీ కి చెందిన ఓ అధికారి కావాలని మళ్లీ ఇబ్బంది పెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమి చూసుకోకుండా సంతకాలు చేసి కిందిస్థాయి ఉద్యోగులను బలి చేస్తున్నారని ఇప్పటికైనా సదరు ఉద్యోగికి నష్టపరిహారం చెల్లించి, న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. చివరికి అదనపు కమిషనర్ జొన జోక్యంతో మృతుడి కుమార్తెకి ఉద్యోగం కల్పిస్తానని చెప్పడంతో కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన విరమించారు.

# పాలకులం కాదు... మేము సేవకులం

**సంవత్సర కాలంలో భూపాలపల్లి ని ఎంతో అభివృద్ధి చేశాం**

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం**

**విద్య వైద్య రంగానికి పెద్దపీట... పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**కోటగుళ్ళు, కోటంచ పాండవుల గుట్ట, మైలారం గుహల అభివృద్ధికి ప్రత్యేక కృషి**

**ముఖ్యమంత్రి మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా**

**ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం గడిచిన పాలకులుగా కాకుండా సేవకులుగా ప్రజల కోసం పనిచేశామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి (7 డిసెంబర్ 2024)కి సరిగ్గా ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాప్రభుత్వం ప్రజావిజయోత్సవాలను జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏడాది కాలంలో భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది కాలం గడించిందని, దీనికి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఏడాది కాలంలో ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని గాంధీ నగర్ గుట్టపై ఉన్న భూమిని లీజ్ కు తీసుకుంటే ఆ భూమిని రద్దు చేయడం జరిగిందన్నారు, సుమారు రూ.3 కోట్ల తో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని.మైలారం గుట్టపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటుకు శంకుస్థాపన. చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.భూపాలపల్లిలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజిని ప్రారంభించడం జరిగిందని ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల స్థాయికి





పెంచడం జరిగిందనిప్రభుత్వ వైద్య కాలేజీలో పలు విభాగాల్లో 36 వైద్య, మరో 40 వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేశామన్నారుప్రభుత్వ ఆసుపత్రిలో 203 నర్సింగ్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు.సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రూ.3 కోట్లతో సిటి స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.నూతన మండలాలైనా టేకుమట్ల, కొత్తపల్లిగోరి మండలాలల్లో రూ.6 కోట్లతో ఎమ్మార్వో, ఎంపీడీవో నూతన భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం.బుద్దారం నుండి కొడవటంచ గ్రామానికి రూ.50 కోట్లతో డబుల్ రోడ్డు , సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రూ.18 కోట్లతో గణపురం మండల కేంద్రంలో నాలుగు వరుసల రోడ్డు సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని నియోజకవర్గంలో ఎస్ డి ఎఫ్ నిధులు రూ.10 కోట్లతో అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్, మహిళా సమాఖ్య భవనాలు ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని ఆయన అన్నారు- ఏంఆర్ఆర్ నిధుల నుండి రూ.50 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన - కొడవటంచ ఆలయ అభివృద్ధికి రూ.12.15 కోట్లతో నిధులు కేటాయించడం జరిగిందని రాబోయే రోజుల్లో ఘనపురం కోటగుళ్లు పాండవుల గుట్టలు మైలారం గుహలను పర్యటక శాఖ నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**- జేఏసీ కార్యదర్శి వేల్పుల నరేష్**

**- ములుగులో ర్యాలీ**

ములుగు రూరల్, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య) : ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ జిల్లా కార్యదర్శి వేల్పుల నరేష్ డిమాండ్ చేశారు. శనివారం ములుగులో ములుగు జిల్లా ఆటో యూనియన్ జేఏసీ డ్రైవర్లు, ఓనర్స్ స్వచ్ఛంద బంద్ నిర్వహించి డీఎల్ ఆర్ గార్డెన్స్ నుంచి ఏరియా ఆస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ప్యాకేజీతో హెల్త్ కార్డులను జారీచేసి కార్పొరేట్ ఆస్పత్రులలో చికిత్స అందించే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని పేర్కొన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎండీ.జహీర్, టీఏడీయూ జిల్లా అధ్యక్షుడు గట్ల వీరాస్వామి, ఉపాధ్యక్షుడు భద్రయ్య, కో కన్వీనర్ హరీష్, మల్లేష్, తిరుపతి, ఆటో డ్రైవర్లు, ఓనర్స్ పాల్గొన్నారు.



# మైత్రీ ట్రాన్స్ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఆసుపత్రిలో మైత్రీ ట్రాన్స్ క్లినిక్ ప్రారంభం**

**అంగన్ వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు యూనిఫారమ్స్ పంపిణీ**

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్7,మేజర్ న్యూస్( సూర్య): మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రి నందు ట్రాన్స్ జెండర్ల కోసము





మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్య అతిధి గా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గురువారము ట్రాంజెండర్స్ మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఉపయోగించు కోవాలని మరియు వారికి సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరాలని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని అంగన్వాడి సెంటర్, జామాండ్లపల్లి నడివాడ అంగన్ వాడీ సెంటర్ ను ప్రారంభించి విద్యార్థులకు యూనిఫారమ్స్ పంపిణీ



చేశారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ధనమ్మ సిడిపిఓ శిరీష మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్ డాక్టర్ జగదీష్ భానోత్ మరియు ట్రాన్స్ జెండర్ జిల్లా అధ్యక్షులు వర్షా ఉపాధ్యక్షులు హరిణి మరియు పావని వాహిని స్వప్న పాల్గొన్నారు.

# పెస చట్టం రూపకర్త ఆదివాసుల ఆత్మ బంధువు బిడి శర్మ 8వ వర్ధంతి




### కొండాయి లో పెస గ్రామ సభ, సుమారు 300 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పెస గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం

### కొమురం ప్రభాకర్ పెస కోఆర్డినేటర్

ఏటూరునాగారం. డిసెంబర్ 7మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కొండాయి గ్రామం ఆదివాసుల ఆత్మ బంధువు, పెస చట్టం రూప కర్త కీ ' శే ' బిడి శర్మ వర్ధంతి ని పురస్కరించుకొని కొండాయి లో పెసా గ్రామ సభ శనివారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సభ కు గ్రామ పెద్ద బొచ్చు నాగయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా కొమురం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ, పెస చట్టం ద్వారా స్థానిక స్వపరి పాలన, స్వయం నిర్ణయ అధికారం, గ్రామ సభలు ఏర్పాటు చేసుకొని హక్కు లు – చట్టాలను, సంస్కృతి – సంప్రదాయాలను కాపాడుకొనే విధముగా పెస చట్టం రూపకర్త బిడి శర్మ గారు 8 వ, వర్ధంతిని పురస్కరించుకొని కొండయి గ్రామం మరొక చోటుకు తరలించుటకు పెస గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత 27 జులై 2023 సం ' లో కొండాయి గ్రామాన్ని వరదలు వచ్చి 8 మంది మరణించిన కారణంగా ప్రభుత్వమే సుమారు 300 కుటుంబాలకు ఒక్క కుటుంబానికి 5 గుంటల భూమి కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని గ్రామ సభ తీర్మా నించింది. .మినీ మేడారం జాతర సందర్భంగా కొండయి నుండి మేడారం వరకు బిటి రోడ్డు వేయాలని తీర్మానం.రెవిన్యూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూములకు సీఎం గిరివికాస పథకం వర్తింపజేయాలన్నారు. దొడ్ల , కొండయి గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయాలి. పురేడు



పల్లి మత్తడి, కట్ట మరమ్మతులు పూర్తి చేయాలన్నారు.కొండయి కి బస్సు సౌకర్యం కలపించాలన్నారు. చిన్నబోయినపల్లి వద్ద గోవిందరాజుల కమాన్ ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 10 ఏజెండా అంశాలతో చర్చించుకొని ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నారని కో – ఆర్డినేటర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఆలం గణపతి, దబ్బగట్ల రాజారామ్, ఎఫ్ బి. ఓ.ఆలం రమేష్, గోవిందరాజు ప్రధాన పూజారి దబ్బకట్ల గోవర్ధన్, పెస ఉపాధ్యక్ష కార్యదర్శి బొచ్చు ప్రకాష్, దబ్బకట్ల రాజు,వివో అధ్యక్షురాలు రజిని, మొబిలైజర్ పాయం రాకేష్ కుమార్, 300 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### సమగ్ర శిక్షా' ఉద్యోగుల ఆధ్వర్యంలో

# నిరసన దీక్ష

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య:ఉద్యోగాలను క్రమబద్ధీక రించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట శనివారం నిరసన దీక్ష చేపట్టారు. 'తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం' ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.రెండు రోజుల్లో ప్రభుత్వా స్పందించకుంటే ఈనెల 10 నుండి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు. 2023లో వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాటిచ్చారని , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా సీఎం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు మా డిమాండ్లను నెరవేర్చాలని లేనియెడలో ఉద్యమాన్ని తీవ్రత చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి రేగూరి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నక్క తిరుపతి, ఎస్ టియూ జిల్లా అధ్యక్షులు కుర్రె ప్రవీణ్, రమేష్ నాయక్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బీ. సేవానాయక్ వివిధ సంఘాల రాష్ట్ర, జిల్లా భాద్యులు విజయపాల్ రెడ్డి, విజయ్ భాస్కర్, కృష్ణ, గణేష్, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘము సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకుందాం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 7 (మేజర్ న్యూస్): ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యులతో పాటు ఆరోగ్య కార్యకర్తలలు, ప్రతి ఒకరు బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిషనర్ శిశు ఆరోగ్యము, వ్యాధి నిరోధక టీకాల జాయింట్ డైరెక్టర్, ఆదేశానుసారము ములుగు మెడికల్ కాలేజ్ లెక్చరర్ హాల్లో వ్యాధి నిరోధక టీకాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమము జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను వివరించి, సరియైన కాలంలో పిల్లలకు టీకాలు ఇచ్చి






ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లను, సూపర్వైజర్లను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉప కేంద్రాలు నిర్దిష్టమైన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారుచేసి దానికి అనుగుణంగా టీకా ఇచ్చు ప్రదేశాలను ఎంపిక, చేసుకుని అక్కడికి లబ్ధిదారులైన పిల్లలను వారి తల్లిదండ్రులు తీసుకువచ్చే విధంగా పిల్లల తల్లిదండ్రులను అవగాహన కల్పించాలని తెలిపారు. క్షయ, కాలేయ పోలియో డిఫ్తీరియా కోరింత దగ్గు ధనుర్వాతం మీజిల్స్, రూబీల్ల వాంతులు విరోచనాలు, నిమోనియా శ్వాస పూస సంబంధమైన వ్యాధులకు ఇచ్చే టీకాల నిల్వలను నిర్వహణను రిపోర్టుల తయారీల గురించి రాష్ట్రం నుంచి వచ్చిన డాక్టర్ మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ డేవిడ్, డాక్టర్ అతుల్ వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు సమగ్ర శిక్షణ ఇచ్చారు. అంతేగాక ఐ రిస్క్ ప్రాంతాలలో (05) సంవత్సరాల వయసుగల పిల్లలను గుర్తించి, ఒక్కరిని వదలకుండా టీకాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, జిల్లా తల్లి ఆరోగ్యము పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, ఇంచార్జ్ డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, జిల్లాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# విద్యాశాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### వరంగల్ నల్గొండ ఖమ్మం టీచర్ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి



మహబూబాబాద్,డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ లోని ఎమ్మార్వో సెంటర్లో జరుగుతున్న సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల రెండవ రోజు నిరసన దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ శాఖలో సేవలందిస్తూ ఆర్థికంగా మానసికంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు నలిగిపోతున్నారని. ఉద్యోగుల సామాన్య డిమాండ్లైన ఉద్యోగాలు రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి అన్నారు. ఆరోగ్య భద్రత కింద హెల్త్ కార్డులు ఇవ్వాలని. సుప్రీంకోర్టు సూచించిన విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్ ఎస్ ఎ ఉద్యోగుల అధ్యక్షులు మహంకాళి వీరన్న తో పాటు టీఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షుడు నాగముని, శంకర్, గణేష్, అరుణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బాయ్స్ , గరల్స్ హాస్టల్స్ భవనాలు వెంటనే పూర్తి చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు




భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య::భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనవారం జిల్లా కేంద్రంలోని బీసీ బాయ్స్ అండ్ గరల్స్ హాస్టల్స్ నిర్మాణం మధ్యలో ఆగినటువంటి బిల్డింగ్స్ను పరిశీలించరు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో బీసీ హాస్టల్స్ బాయ్స్ , గరల్స్ హాస్టల్స్ కు సంబంధించి సొంత భవనాలు లేకపోవడం వల్ల గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హాస్టల్స్ నిర్మాణం ఆగిపోవడం చాలా దారుణమని అధికారులు తక్షణమే హాస్టల్స్ నిర్మాణం వెంటనే పూర్తి చేసి చదువుకునే విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులుకు హాస్టల్ పక్కా భవనాలు లేక అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు తక్షణమే బీసీ హాస్టల్స్ భవనాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థిని విద్యార్థులు అందరితో కలిసి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన , ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించరు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వంశీ. రఘు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పది వేలు ఆర్థిక సహాయం



రాయపర్తి, డిసెంబర్ 7 ( మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మైలారం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన గాడిపెల్లి శేఖర్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శుక్రవారం విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుని తండ్రి గాడిపెల్లి యాకయ్య కు పది వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాడిపెల్లి ఎల్లయ్య, చిర్ర దర్గయ్య, బాలకొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంబరాల పేరుతో ప్రజలను మాయ చేస్తున్నారు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మల్హర్, డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశామంటూ మరోసారి సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా శనివారం మలహార్ రావు మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇప్పటికే రెండు సార్లు రైతుబంధు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఫార్మాసిటీలు లేకుండా చేస్తామని చెప్పి ఈనాడు ఫార్మాసిటీల కోసం స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే రైతుల భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని, ఆయన వివరించారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు కేవలం సన్నరకం వడ్లకే బోనస్ ప్రకటించిన ప్రభుత్వం మిగతా పంటలు సాగు చేసేవాళ్లు రైతులు కారా? అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో మిర్చి, పత్తితో పాటు రకరకాల పంటలు సాగు చేస్తుంటారని, అలాంటి వాళ్లకు సైతం బోనస్ ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ రైతుబంధు ఇస్తే అన్ని రకాల పంటల సాగుకుఉపయోగించుకునే వారని, కానీ కేవలం సన్నవడ్లకు ఇవ్వడంతో రైతులకు నష్టమేనని ఆయన అన్నారు. ప్రజల్లో తమ ప్రభుత్వంపై వ్యతిరేకత లేదని వందల కోట్లు పెట్టి సభలు పెడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, బూడిద మల్లేష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు అన్నంనేని మధు, మాజీ కోఆప్షన్ మెంబర్ అయూబ్ ఖాన్, నాయకులు కోట రవి, లింగారావు, గుమ్మడి రవీందర్, సాంబయ్య, రాజయ్య, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వరప్రదాయని ముఖ్యమంత్రి సహాయనిధి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### దరఖాస్తు చేసుకున్న రెండు నెలల్లోగా

### కళ్యాణ లక్ష్మి చెక్కు అందించాలి



జఫర్గడ్, డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజలకు వరప్రదాయని ముఖ్యమంత్రి సహాయనిధి అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద 31 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న మరో 30 మందికి 10



లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఆర్థిక వసులుబాటుతో విడుదలవారీగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాలు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. ఇప్పటికే మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ 200 కోట్ల రూపాయలతో నిర్మించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తాసిల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, ఆర్ ఐ అనిల్ బాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్య సురేష్ ,ఆయేషా బేగం ఇల్లందుల బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ములుకనూర్ సొసైటి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కి మహాదేవ్ హరి అలియాస్ అన్నాసాహెబ్ గాడ్బోలే మెమోరియల్ అవార్డు




భీమదేవరపల్లి డిసెంబర్ 7 మేజర్ న్యూస్ : సహకార భారతి, 8వ జాతీయ మహాసభ, పంజాబ్లోని అమృత్సర్లో జరుచున్నవి, సహకార భారతి మొదటి వర్కింగ్ ప్రెసిడెంట్ మహాదేవ్ హరి ఉపాఖ్య అన్నాసాహెబ్ గాడ్బోలే జీ స్మారకార్థం సహకార రంగంలో ప్రశంసనీయమైన కృషి చేస్తున్న సహకార సంఘాలకు ఈ ఏడాది నుంచి జాతీయ సదస్సులో ప్రత్యేక అవార్డును పంపిణీ చేయనున్నారు. 8వ జాతీయ మహాసభల సందర్భంగా సహకార రంగంలో చేస్తున్న ప్రశంసనీయమైన కృషికి గానూ ములుకనూరు సంస్థకు ఈ అవార్డును అందించాలని సహకార భారతి సెంట్రల్ గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ములుకనూర్ సొసైటి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కి 07-12-2024 శనివారం రోజున మహాదేవ్ హరి అలియాస్ అన్నాసాహెబ్ గాడ్బోలే మెమోరియల్ అవార్డు ఇఫ్కో మేనేజింగ్ డైరెక్టర్, డా. యు.యస్. అవస్థీ చేతుల మీదుగా ఈ గౌరవప్రదమైన అవార్డును అందించినారు. సహకార భారతి యొక్క 8వ జాతీయ సమావేశం 2024 డిసెంబర్ 6, 7 మరియు 8 తేదీలలో (శుక్ర, శని, ఆదివారాలు) పంజాబ్లోని అమృత్సర్లో జరుచున్నవి. ఈ జాతీయ సమావేశం డిసెంబర్ 6, 2024 మధ్యాహ్నం 2:30 నుండి డిసెంబర్ 8, 2024 మధ్యాహ్నం 2:00 గంటల వరకు కొనసాగుతుంది. భారతదేశం నలుమూలల నుండి గుర్తించబడిన మరియు బాధ్యతాయుతమైన 2500 మంది ప్రముఖులు ఈ కన్వెన్షన్లో పాల్గొన్నారు. డిసెంబర్ 7, 2024, శనివారం, ఉదయం 10 గంటలకు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్కు చెందిన దత్తాత్రయ , హోసబాలే యొక్క పాద కమలం ద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది.

# పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

**6 గ్యారంటీలను హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం**

**మహిళలను కోటీశ్వరులను చేయడమే రేవంత్ ప్రభుత్వ లక్ష్యం**

**విద్య వైద్యానికి ప్రాధాన్యత**

**ప్రజా పాలన విజయోత్సవ సభలో**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

చిట్యాల, డిసెంబర్ 7 మేజర్ న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు దీవించాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సభ నిర్వహించారు. మహిళలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే కు శాలువాలు, మహిళలు బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, డి ఆర్ డి ఎ పిడి నరేష్, జాతీయ ఓబీసీ చైర్మన్ కత్తి వెంకట స్వామి, కట్టంగూరి రాం నర్సింహారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ లు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి ఈ రోజుతో సంవత్సరం గడిచిందని, ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల పైగా అప్పులకు గాను రూ.7వేల కోట్లను వడ్డీగా కడుతూ ఆర్థిక లోటు భరిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం 6 గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజే మహిళలకు ఇచ్చిన హామీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించి నష్టాలల్లో ఉన్న ఆర్టీసీకి ప్రభుత్వం సంవత్సరానికి 400 కోట్లు చెల్లిస్తూ లాభాల బాటను పట్టించిందన్నారు. మహిళా సంఘాలకు ఉచిత వడ్డీ లేని రుణాలు అందిస్తూ రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలకు వారి పేరుని అమలు అయ్యేటట్లుగా ప్రభుత్వం జీవో తెచ్చిందని చెప్పారు. రాష్ట్రాన్ని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, రాజకీయంగా ఆర్థిక పరంగా



ఎదగాడానికి వారికి సొంత సోలార్ పవర్ ప్లాంట్ లు నడిపించే ఒప్పందం చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ పథకం ద్వారా మహిళలకు పేరు మీదనే ఇల్లు కేటాయిస్తుందని నియోజకవర్గానికి 3500 ఇల్లు కట్టిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాదాన్యతతో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రిలో 23 పోస్టులను భర్తీ చేసిందని, త్వరలోనే చిట్యాల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో శ్రీ ఉచిత సేవల అందించడానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 4 వేల మందికి చెక్కులు అందించినట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన మహిళా నర్సింగ్ కళాశాలకు 26 కోట్ల నిధులు



మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మహిళా సమైక్య భవన భవనానికి ఐదు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశానని, 78 గ్రామాలలో మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కలుపుతూ లింకు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మీనరసింహస్వామి గుడి విస్తీర్ణణ నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ధరణి పోర్ట్ లను రద్దు చేసి భూమాత ద్వారా అర్హులైన రైతులందరికీ భూములకు భూమాత పోర్టల్ ద్వారా పట్టాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఏపీవో మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, మాజీ జడ్పీటీసీలు ఓరం సమ్మయ్య, పులి తిరుపతిరెడ్డి, కామిడి రత్నాకర్ రెడ్డి, అప్పం కిషన్, ముకిరాల మధు వంశీకృష్ణ, గడ్డం కొమురయ్య, మూల శంకర్ గౌడ్, చిలుకల రాయకొమురు, దొడ్డి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు2






# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

రాయపర్తి, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య):విద్యుత్ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో విద్యుత్ సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన విధంగా అన్ని పథకాలను పకడ్బందీగా అమలు అమలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి నటరాజ్, ఏ ఈ తరుణ్, సబ్ ఇంజనీర్ విక్రమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



హమ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి,ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, విద్యుత్ అధికారులు ముజాఫిర్, రాజయ్య, కిషన్, వెంకన్న, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి డిసెంబర్ 7(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్ మనుమడు మొదటి పుట్టినరోజు వేడుక హన్మకొండ లో జరుగగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మండల నాయకులు రామారావు , పోగులకొండ వేణు,యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన





## ఎమ్మెల్యే కడియం

## సంవత్సరంలో 55 వేల మందికి ఉద్యోగాలు

జఫర్ గడ్, డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఉప్పుగల్, మాసిరెడ్డిగూడెం తీగారం, జఫర్గడ్ గ్రామాలలో ఒక కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఉప్పుగల్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులక, మాచిరెడ్డిగూడెం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, . 20 లక్షలతో జఫర్గడ్ మండలం తీగారం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనము మరియు 18 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఉప్పుగల్ గ్రామానికి గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ నియమాలు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే 55000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాల పత్రాలను అందించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విడుదలవారీగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. గత బీఆర్ఎస్ హాయంలో చేసిన రోడ్ల అభివృద్ధి శంకుస్థాపనలకే పరిమితమైపోయిందని విమర్శించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రోడ్ల నిమిత్తం మరిన్ని నిధులు తీసుకొచ్చి..ఎక్కడ కూడా రోడ్ల ఇబ్బందులు లేకుండా సస్యశ్యామలం చేస్తానని అన్నారు. త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు కడుతూనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల పంటల మాఫీని చేసిందని అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది ఒక్క చుక్కనీరు కూడా ఎత్తిపోయే లేదన్నారు. అయినప్పటికీ రికార్డు స్థాయిలో 66 లక్షల 70 వేల ఎకరాల వరి సాగు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రోత్సాహానికి ఇది నిదర్శనం అన్నారు. ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పండించిన సన్నాలకు క్వింటాకు 500 బోనస్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు గత పదేళ్లుగా తెలంగాణకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రైతులకు కేవలం ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి గత ప్రభుత్వం ఐదేళ్ల సమయం తీసుకుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలోనే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని తెలిపారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని ప్రజలు గమనించాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్న బోయిన బిక్షపతి, గుజ్జారి రాజు, కుల్ల మోహన్ రావు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, మార్కెట్ డైరెక్టర్ భూక్య సురేష్, సింగపురం అశోక్, మారేపల్లి ప్రభాకర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ లో ప్రజా పాలన విజయోత్సవం వేడుకలు

## ప్రత్యేక అతిథిగా పెద్ది వెంకటనారాయణ గౌడ్-

## రెడ్ క్రాస్ వైస్ చైర్మన్

భీమదేవరపల్లి డిసెంబర్ 7 మేజర్ న్యూస్: భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో బస్టాండ్ కూడలి నుండి వెంకట సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు డప్పు సప్పులతో కాంగ్రెస్ కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీని కొలుగూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా పెద్ది వెంకటనారాయణ గౌడ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మామ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ హాజరయ్యారు పెద్ద వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ మండలంలో దాదాపుగా 200 కోట్లతో మంత్రి ప్రభాకర్ అభివృద్ధి చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక సంవత్సరంలోపు దాదాపుగా 6 గ్యారంటీలను 80 శాతం వరకు పూర్తి చేశారని ఇంకా కొన్ని కార్యక్రమాలు వచ్చే ఏడాదిలోపు పూర్తి చేసుకుందామని రానున్న రోజుల్లో నియోజకవర్గంలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లను గెలిపించుకొని పొన్నం ప్రభాకర్కు బహుమతిగా ఇవ్వాలని సూచించారు గత ఎన్నికల్లో కొద్దికాలంలో కార్యకర్తలు నియోజకవర్గ స్థాయిలో పొన్నం ప్రభాకర్ ను గర్వించదగ్గ స్థాయిలో నిలబెట్టారు మనకు మంత్రిగా ఈ నియోజకవర్గానికి దాదాపుగా 870 కోట్లతో ఈ సంవత్సరాన్ని ముగించారని రానున్న రోజుల్లో కార్యకర్తలంతా ఒక్కటిగా ఉండి కావలసిన పనులను సాధించుకుందామని మీతో కలిసి నేను కూడా మీ ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలువురి రాజు భీమదేవరపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య మాజీ కొత్తకొండ గుడి చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మాజీ



వైస్ ఎంపీపీ మాడుగుల ఎట్రా మహిళా అధ్యక్షురాలు స్వరూప మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉషా కోయిల ప్రకాష్ సీనియర్ నాయకుడు గజ్జల రమేష్ మండల యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్ గజ్జల సురేష్ గుడికందుల రాజు పోగుల శ్రీకాంత్ డబ్బా శంకర్ మాడుగుల సంపత్ పొన్నాల మురళి గాదరి కిషోర్ తాళ్లపల్లి సదానందం మహమ్మద్ తఖిల్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని

# విజయవంతం చేయండి

## మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 7 ,మేజర్ న్యూస్ (సూర్య): నేటి ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు మడికొండ సత్య సాయి కాన్వెన్షన్ హాల్లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల వేడుకలలో భాగంగా మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించే నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ,వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు.కావున మండల కమిటీ అలాగే సమన్వయ కమిటీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు డైరెక్టర్లు, దేవస్థాన కమిటీ చైర్మన్లు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కొత్తగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శిరీష్ రెడ్డి కోరారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



రాయపర్తి, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య):విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గూగులోత్ సునీత అన్నారు. శనివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్ ఆధ్వర్యంలో కబడ్డీ,వాలీబాల్, కోకో, మెన్ అండ్ ఉమెన్ క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 10 11 12 తేదీలలో నిర్వహించే మండల స్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము శ్రీనివాస్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు సతీష్,ఉపాధ్యాయుడు సురేందర్, కారోబార్ మల్లయ్య కాంగ్రెస్ నాయకులు మచ్చ రమేష్, ఎండి ఉస్మాన్, పిరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు,

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మన తెలంగాణ ఫోటోగ్రాఫర్ తోట శ్రీనివాస్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సుభాష్ కాలనీలో నివాసం ఉంటున్న తోట శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆయన తల్లిగారు చిత్రపటానికి పూల మాలవేసి శ నివాళులర్పించి ,వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు . ఈ సందర్భంగా ఆయనతోపాటు బుర్ర కొమురయ్య ,దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్ ,చల్లూరి కమలాకర్, బైరెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి





తొర్రూరు డిసెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, 1 వ వార్డ్ కౌన్సిలర్ బుసాని రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం శనివారం రోజు ఇంటికి రాగా రాము ను పరామర్శించి, మనోధైర్యాన్ని అందించిన శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి .అనంతరం పట్టణంలోని మున్సిపల్ శానిటర్ అధికారి దేవేందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఈ రోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకొని ఆరోగ్యం పట్ల పలు సూచనలు చేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి .ఎమ్మెల్యే గారి వెంట మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య మండల పార్టీ అధ్యక్షులు. సుంచు సంతోష్ ష్ముఖ్య,నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### పరకాల సబ్ జైల్ ను ఆకస్మిక తనిఖీ





పరకాల రూరల్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్: పరకాల సబ్ జైల్ ను శనివారం హనుమకొండ జిల్లా జడ్జి రమేష్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీలకు అందుతున్న వసతులను మరియు వారి కేసు పురోగతి గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా పేద ఖైదీల కు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. అనంతరం సబ్ జైల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఖైదీల కు అందుతున్న వసతులు మరియు జైలు పరిశుభ్రత ను పరిశీలించి సంతృప్తి చెందారు. అదేవిధంగా సబ్ జైలు పరకాల స్థలం పెంపు కొరకు చుట్టు ప్రక్కన గల ఖాళీ స్థలం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి . శాలిని లింగం. , జిల్లాన్యాయ సేవా కార్యదర్శి హేమ దేశ పాండే . మరియు జైలు సూపరింటెండెంట్ ఎన్ ప్రభాకర్ రెడ్డి. ఎస్సై శివ కృష్ణ . మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాకు మంత్రులు రాక





### -పలు అభివృద్ధి పనులల్లో పాల్గొన నున్న మంత్రులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్7,మేజర్ న్యూస్ (సూర్య):రెవెన్యూ,హౌసింగ్,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయితీ రాజ్,మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొననున్నారు. పర్యటన వివరాలు ఆదివారం ఉదయం 9.00 గంటలకు మరిపెడ లో అమృత్ మంచినీటి సరఫరా కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.30 కు మరిపెడ పట్టణంలో మహిళా క్యాంటీన్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10.00 గంటలకు మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10.30 నిముషాలకు కురవి మండలం కండికొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 11.45 నిముషాలకు మహబూబాబాద్ యశోద గార్డెన్ లో మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరౌతారు. మధ్యాహ్నం 12 గంటలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సీతక్క, మహబూబాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ పయనం తిరుగు ప్రయాణం అవుతారు. ఆయా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ లు పాల్గొననున్నారు.

# బ్యాంకు రోడ్ ను అంగడికి అనుసంధానించాలి



- మరిపెడ మండల వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి

మరిపెడ,డిసెంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడలో ఆదివారం జరిగే సంతకు వేలాదిగా వ్యాపారులు, ప్రజలు వస్తుంటారని,ఒకే రోడ్ ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయని,ఎస్బీఐ బ్యాంకు నుంచి అంగడీ రోడ్ అనుసంధానించాలని మరిపెడ మండల వామపక్షాల నేతలు కోరారు. ఈ మేరకు వారి ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతకు వెళ్లే ఈ మార్కెట్ కి మెయిన్ రోడ్ నుంచి మాత్రమే రహదారి ఉండటంతో వాహనాలు ప్రజలు ట్రాఫిక్ కి కూడా అంతరాయం కలుగుతోంది. దీంతో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోందని,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి,ప్రజలకు సమయం వృథా కాకుండా ఉండటానికి మార్కెట్ కు వెసులుబాటు ఉన్న రహదారి ఎస్బిఐ రోడ్డు నుండి సంతకు పడమర వైపు కూడా రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ.అబ్దుల్ రషీద్,సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, సీపీఎం మండల నాయకులు బి.రాజశేఖర్,ఎస్ కేషరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికై భూమి పూజ చేసిన మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి





ధర్మసాగర్ డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో శనివారం మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. స్థానిక గౌడ సంఘం నాయకుల పిలుపుమేరకు ఆయన గ్రామానికి చేరుకొని దేవాలయ నిర్మాణానికి చేపట్టిన స్థలంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లమ్మ తల్లి నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడమ్మ అంటూ ప్రార్థనలు చేశారు. ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణం త్వరలోనే పూర్తి చేసుకొని మరొకమారు దేవాలయ ప్రారంభోత్సవానికి వచ్చేలా గౌడ సంఘం నాయకులు ఐకమత్యంతో కృషిచేసి దేవాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కడియం శ్రీహరి కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్, గౌడ సంఘం నాయకులు ముంజ వెంకటరాజం, మాజీ ఎంపిటిసి పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం






### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

### ఇందిరా మహిళా శక్తి

### క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.

కేసముద్రం,డిసెంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య): మహిళలను సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా బలోపేతం చేయ డమే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మురళి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ మహిళా శక్తి క్యాంటీన్ లు దోహద పడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని ఎమ్మెల్యే నిర్వాహకులను కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం 150 ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి**

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. మండలంలోని అమీనాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ గ్రామీణ స్థాయి క్రీడలను ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 7వ తేది నుండి జనవరి 2వ, తేదీ వరకు సీఎం కప్ క్రీడోత్సవాలు జరగ నున్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ క్రీడోత్సవాలు 36 ఈవెంట్లలో మూడు దశలలో నిర్వహించ నున్నట్లు ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు.

**నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

రాష్ట్రంలోని నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఏడవ రోజైన శనివారం మండలం కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహజ్యోతి, మహాలక్ష్మి,ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 మద్దతు ధర,ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలు ఇచ్చామని, 22 శాతం ఉన్న నిరుద్యో గాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.త్వరలో తెల్ల రేషన్ కార్డులు,నూతన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండేదని, నేడు ఒకటో తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని అన్నారు.సంవత్సరకాలం పూర్తి కాకముందే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, వారి పదేళ్ల పాలనలో ఏం సాధించారో వెనకకు తిరిగి చూసుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు దొర్లినా,కొన్ని నమోదు కాకపోయినా వాటిని తిరిగి దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని,అర్హులైన నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి చేకూరు తుందని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు. ఆయా కార్యక్రమాలలో..మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, దన్నసరి సింగిల్ విండో వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ నాయకులు కదిర సురేందర్,బండారు దయాకర్,బండారు వెంకన్న,టౌన్ అధ్యక్షులు రావుల మురళి, బానోత్ వెంకన్న,మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, మహమ్మద్ అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, అల్లం గణేష్,ఎంపీడీవో క్రాంతి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులను 100శాతం రిక్రూట్మెంట్ తో భర్తీ చేయాలి

### ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్

### ఉపాధ్యాయ సమస్యలు తీర్చాలనిఅదనపు కలెక్టర్ కి

### వినతిపత్రం అందజేత

నెల్లికుదురు డిసెంబర్ 7మేజర్ న్యూస్(సూర్య) ఉపాధ్యాయ పోస్టులను 100% రిక్రూట్మెంట్ తోభర్తీ చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలనితెలంగాణ రాష్ట్ర బీఈడీ నిరుద్యోగులసంఘ ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రబీఈడీ నిరుద్యోగుల సంఘంఆదేశాల మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను 100శాతం భర్తీ చేయాలనిఇచ్చిన పిలుపులో భాగంగాశనివారంమండలంలోని మేచ రాజుపెల్లి గ్రామ ఉపాధ్యాయుడు రాష్ట్ర బీఈడీ నిరుద్యోగుల సంఘంఉపాధ్యక్షుడు కోటగిరీ కిరణ్ మహబూబాబాద్ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపుకలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో కి,డి ఈ ఓ కి వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం కిరణ్ మాట్లాడుతూ100శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్



ద్వారా మాత్రమే భర్తీ చేయాలని,ఎస్ జి టి వారికి ఇస్తున్న 70శాతం ప్రమోషన్ కోటాను రద్దు చేయాలని,ఉప ముఖ్యమంత్రి అన్నట్లు 6000 టీచర్ పోస్టులతో పాటు మిగిలినఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీచేయాలనికోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఈడీ నిరుద్యోగుల సంఘంవర్కింగ్ ప్రెసిడెంట్ పాండు,చట్ల శ్రీనివాస్,ఐలేశ్వర్,ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూర్ పదవ వార్డులో 15 లక్షల రూపాయల

### అభివృద్ధి పనుల ప్రారంభం

### పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



తొర్రూర్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ మున్సిపాలిటీలోని పదవ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సీ నిధుల ద్వారా 15 లక్షల రూ, మంజూరైన, గ్రావెల్ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని టెంకాయ కొట్టి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్వినిరెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారాని, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఇప్పటికే ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు,మున్సిపాలిటీలోనీ అని వార్డను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తానని,నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా లేనట్లయితే లేదంటే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, ప్రజా సమస్యల దృష్టిలో పెట్టుకొని సత్వర పరిష్కార%శీ%గా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సంచు సంతోష్, సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న, గంజి విజయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాపు రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రవణ్, అచ్చి రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, దొంగరి రేవతి శంకర్, గజానంద్, వెంకటాచారి, కిషన్ యాదవ్, గుండాల నర్సయ్, సురేష్, పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.బి

## నూతన జీపీ కార్యాలయం

## ప్రారంభించిన ఎమ్మెల్యే



కేసముద్రం,డిసెంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని చంద్రు తండాను ప్రభుత్వం ఇటీవల నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించగా శనివారం ఎమ్మెల్యే మురళి నాయక్ చంద్రు తండాలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే.. మాట్లాడుతూ చంద్రు తండా గ్రామ పంచాయతీగా కావాలని కోరుకున్న వ్యక్తిలో మొదటి వ్యక్తిని నేను అని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థిని గెలిపించి తనకు బహుమతిగా ఇవ్వాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలను కోరారు.అదేవిధంగా చంద్రు తండా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, దన్నసరి సింగిల్ విండో చైర్మన్ మర్రి రంగారావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ నాయకులు బండారు దయాకర్,బండారి వెంకన్న, బానోత్ వెంకన్న, ఎంపీడీవో క్రాంతి తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు



చిట్యాల, డిసెంబర్ 7 మేజర్ న్యూస్: గ్రామ స్థాయి సీఎం క్రీడోత్సవాలు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా మానసికంగా దోహదపడతాయని అన్నారు. గ్రామ స్థాయిలో గెలిచిన క్రీడా కారులను మండల స్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి, చెట్టి భాస్కర్, వెన్నెల, ఉమ, నీలిమా రెడ్డి, బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, కుచనపల్లి శ్రీనివాస్ సరళ దేవి, ఉస్మానాలి, విజయ లక్ష్మి, రామనారాయణ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు



మరిపెడ,డిసెంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం భూక్యతండ గ్రామపంచాయతీ భూక్య కిషన్(డీలర్)తల్లి శనివారం మరణించారు విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్ ఆ గ్రామానికి వెళ్లి మృత దేహాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భూక్యా తండా మాజీ సర్పంచ్ సేవ్య నాయక్,ఉల్లేపల్లి మాజీ ఎంపీటీసీ జ్యోతి రామ్మూర్తి, మరిపెడ బిఆర్ఎస్ నాయకులు కేలోతు వస్రం నాయక్,భూక్యా తండ మాజీ ఉప సర్పంచ్ రెడ్డి,తండ నాయకులు భాషా నాయక్,శంకర్ నాయక్, టిక్యా నాయక్, హన్మ నాయక్,భద్రు నాయక్,కుమార్ నాయక్ రామన్న నాయక్,మంగీలాల్ నాయక్,రమేష్ నాయక్తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల





పరకాల రూరల్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్:నడికూడ మండలం,నర్సక్క పల్లి గ్రామానికి చెందిన తిప్పర్తి రాజిరెడ్డి, ఇనిగే రాజేశ్వరరావు .ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. శనివారం బాధిత కుటుంబాలను నర్సక్క పల్లి గ్రామం ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు . మృతికి గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు నాయకులు నాగుర్ల ధర్మారావు, సంతోష్,వరికేల కిషన్ రావు,సూరావు కిషన్ రావు,తాళ్ల పెల్లి రమేష్,మోర్తాల దేవేందర్,కోడెపాక స్వామి,భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ ఆకస్మిక తనిఖీ





### బాలింతలు గర్భిణీలు తినే ఆహారాన్ని పరిశీలించిన ఆర్డిఓ నారాయణ

పరకాల రూరల్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్పరకాల పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ వెలమవాడలోని అంగన్వాడీ కేంద్రాలు శివనగర్ యుపిఎస్ అంగన్వాడి కేంద్రాలను శనివారం పరకాల రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కె ఆర్డివో నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ సెంటర్ లలో గర్భిణీలు, బాలింతలు పిల్లలు తినే ఆహార నాణ్యతను పరిశీలించారు, అనంతరం అంగన్వాడీ టీచర్లను పిల్లల ఎదుగుదల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రీ స్కూల్ పిల్లల ఆటపాటలు ప్రత్యక్షంగా చూసారు. అంగన్వాడి సెంటర్ లలో ఉన్న సమస్యలను అంగన్వాడీ టీచర్లను ఆయాలను అడిగి తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపర్ వైజర్ హేమలత, ఏఎన్ఎం సునీత, అంగన్వాడీ టీచర్లు మాధవి, రజిత ఆయాలు పాల్గొన్నారు.

# తొలి దశ లోనే కుష్టి వ్యాధి లక్షణాలను గుర్తించాలి



హనుమకొండ డిసెంబర్07, మేజర్ న్యూస్ ( సూర్య)తొలి దశ లోనే కుష్టి వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స అందించాలి.జాతీయ కుష్టు వ్యాధి(లెప్రసీ) నిర్మూల న కార్యక్రమం లో భాగంగా నూతన లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వేలెన్సు ఎల్ సి డి సి ప్రోగ్రాం లో శనివారం లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధి లో నిర్వహించిన అవగాహన ర్యాలీ ని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ప్రారంభించారు.

అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్ర%శీ% లో ఏఎన్ఎం లు, ఆశా లతో సమావేశం నిర్వహించి డిసెంబర్ 2 నుంచి నిర్వహిస్తున్న సర్వే వివరాలను సమీక్షించారు. ఈ నెల 15 వరకు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తమ ఏరియాలో నిర్వహించాలని, అలాగే కుష్టు వ్యాధి లక్షణముల గురించి ప్రజల లో అవగాహన కలిగించాలన్నారు.తొలి దశ లోనే లెప్రసీని గుర్తించినట్లైయితే (ఎం డి టి) చికిత్స తో 6 నెలల నుండి 12 నెల లో నయం చేయవచ్చు అన్నారు. అలక్ష్యం చేసినట్లేయితే అంగ వైకల్యానికి దారి తీస్తుందన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అడిష్నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఒంటి పైన పాలిపోయిన, రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బంది కి చూపించాలని, ఇది వంశపరపర్యంగా వచ్చే వ్యాధి కాదని కుష్టు వ్యాధి పట్ల ఉన్న భయాన్ని విడాలని సర్వే కు వస్తున్న సిబ్బందికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్, వైద్యాధికారి డాక్టర్ హైదర్, జిల్లా మాస్ మీడియా అధికారి విఅశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిఎమ్ఓ రవీందర, కొమురయ్య, హెల్త్ సూపర్వైజర్ బాబు ,రవి, ఓరుగల్లుపారామెడికల్ కాలేజీ సాగర్ జ్యోతి విద్యార్థులు ,బాపు ఉన్నత పాఠశాల విద్యార్థినులు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్త లు, పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి





### ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

దేవరుప్పుల డిసెంబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య):గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. శశనివారం జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలో భాగంగా క్రీడాకారులను అభినందిస్తూ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడాకారులతో మమేకమై కబడ్డీ ఆడగా, వారిలో మరింత స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించారు. నేటి నుంచి జనవరి 2 వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అన్ని రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పెద్దమడూర్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ మహిపాల్ రెడ్డి ఎంపిడిఓ లక్ష్మీ నారాయణ ఎంపీఓ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## తెలియనినెంబర్లఫోన్లుఎత్తోద్దు తిరిగిచేయొద్దు

### ఎస్సై రమేష్ బాబు

### మీ భయమే మోసగాళ్ల పెట్టుబడి




నెల్లికుదురు డిసెంబర్ 7 మేజర్ న్యూస్(సూర్య) తెలియని నెంబర్లనుండి వచ్చే ఫోన్లనుఎత్తదు ఆ నెంబర్లకు తిరిగి ఫోన్లు చేయొద్దని ఎస్సై రమేష్ బాబు అన్నారు.శనివారం సూర్యప్రతినిధితో ఎస్సై మాట్లాడుతూమిస్డ్ కాల్ వస్తే కాల్ చేస్తున్నారా అయితే మీరు డేంజర్ లో పడ్డట్లే.అలా చేస్తే ఐదు సెకండ్లలో మీ ఫోన్ ని హాక్ చేసిమీ ఫోన్లో అనుసంధానమైన మీ ఖాతాలో నుంచి డబ్బు కాజేయడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలనిఅన్నారు.అపరిచిత వ్యక్తులుమేమే పోలీసులమంటు మీ పిల్లలవద్ద డ్రగ్స్ దొరికాయనిబెదిరించిఅరెస్టు చేస్తామని,అధిక మొత్తంలో డబ్బు చెల్లించాలని ప్రజలనుమోసం చేస్తున్నారని,మీ పిల్లలచదువులకుఇతర దేశాల యూనివర్సిటీలలో అవకాశం వచ్చిందని,అధిక మొత్తంలో డబ్బు కాజేస్తున్నారనిప్రతి ఒక్కరూ ఇలాంటి మోసపూరిత ఫోన్ కాల్స్ కి స్పందించవద్దని అన్నారు.ఫిర్యాదులు, ప్రాథమిక వివరాలలో తేలినఅంశాలతోగుర్తించిన కొన్ని కోడ్లతో వచ్చే ఫోన్ నెంబర్లువిడుదల చేశారు.375,371,381,563,370,255,947నెంబర్లతో ఫోన్లుచేసినేరాలకు పాల్పడి వాటిలో మిమ్మల్ని ఇరికిస్తారని హెచ్చరించారు.వీలైనంతవరకు తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని సూచించారు.

### తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి



తొర్రూరు డిసెంబర్ 6 మేజర్న్యూస్ ()సూర్యతొర్రూరు మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు కేశగాని వీరయ్య కల్లు గీత వృత్తి లో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రమాదవశత్తు తాటి చెట్టు పైనుండి జారీ పడడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందారు.మృతుడికి భార్య కనకతార తోపాటు కుమారులు సోమేశ్,మహేష్ లు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దికొండ మధు గౌడ్ కోరారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం





ఇనుగుర్తి, డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలను ప్రారంభించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి,వందేమాతరం గేయాన్ని ఆలపించి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి జంగా రూపా రాణి మాట్లాడుతూ క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు.క్రీడలు ఆడటంతో పిల్లల్లో నైపుణ్యాన్ని పెంపొందించవచ్చని,మానసిక ఒత్తిడిని తొలగించవచ్చని అన్నారు.వాలీబాల్ క్రీడలకు ఇనుగుర్తి పుట్టినిల్లు అని,క్రీడా కోటలో ఎంతోమంది గొప్ప గొప్ప స్థాయిలో,ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నారని ఈ సందర్భంగా అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పై కూడా ఆసక్తి పెట్టాలని అన్నారు.అనంతరం వాలీబాల్,కబడ్డీ క్రీడలలో పలువురు అధికారులు పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాహశీల్దార్ ఆకుల రవి,సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జయ, పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్న,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య,గండు నాగన్న,మధు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,పలు పార్టీల కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# మిరపలో అన్ని సమస్యలకు ఒకే పరిష్కారం

మరిపెడ,డిసెంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):మిరుపలో అన్ని రకాల సమస్యలకు ఒకే పరిష్కారం నోవా అగ్రి గ్రూప్ సూపర్ లావా 5జి ప్లస్ తోనే సాధ్యం అని ఏరియా మేనేజర్ లునావత్ శ్రీను అన్నారు.శనివారం డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామం రైతు ప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలోని ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ సూపర్ లావా 5జి ప్లస్ పనితనాన్ని రైతులకు వివరించారు ప్రస్తుతం ఉన్న వాతావరణం లో భాగంగా ఈ మందు వాడడంతో మిరప తోట ఇగురు పై ముడుతా,క్రింది ముడత పురుగు తో పాటు తోట మంచిగా ఉంటుందని రైతులకు తెలియపరిచారు. అనంతరం రైతు ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ లావా 5జి వాడడంతో మిరుపతోట వేపుగా పెరిగి గుబురుగా రావడం జరిగిందని తోటి రైతులు ఈ మందును వాడి అధికా లాభం తీసుకురావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ ఆఫీసర్ చందు,శంకర్, రైతుల తదితరులు పాల్గొన్నారు





### వినతి పత్రం అందజేత



కురవి డిసెంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య):మన ఊరు మన బడి పథకం కింద పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ ఎఫ్ ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రము జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల సందర్శనకు వచ్చిన మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రవిందర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతి బసు మాట్లాడుతూ మండలం లోని అన్ని పాఠశాలలను డి ఇ ఓ రవీందర్ రెడ్డి సందర్శించా లని ఆయన అన్నారు.పలు పాఠశాలల దుస్థితిని డి ఇ ఓ దృష్టి కి జ్యోతి బసు తీసుకెళ్ళారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్, కార్తీక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### రాజయ్య అనారోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్న నాగుర్ల



పరకాల రూరల్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్: నడికూడ మండలం,నర్సక్క పల్లి గ్రామానికి చెందిన వడ్లపల్లి రాజయ్య , అనారోగ్య పాలై ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద ఇబ్బంది పడుతున్న రాజయ్యను శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల ధర్మారావు, సంతోష్,వరికేల కిషన్ రావు,సూరావు కిషన్ రావు,తాళ్ల పెల్లి రమేష్,మొర్తాల దేవేందర్,కోడెపాక స్వామి,భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### పర్వతగిరి మోడల్ స్కూల్ కు జిల్లాస్థాయి వకృత్వ పోటీల్లో రెండవ ప్రైజ్ కైవసం



పర్వతగిరి ( డిసెంబర్ 7 )సూర్య న్యూస్ పర్వతగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ 10వ తరగతి చదివే బీసీ హాస్టల్ స్టూడెంట్ శివ 219653 ప్రసాద్ కు జిల్లాస్థాయి వకృత్వ రైటింగ్ పోటీల్లో సెకండ్ ప్రైజ్ సాధించినట్లు బీసీ హాస్టల్ వార్డెన్ ధరమ్ సోత్ వీరన్న శనివారం తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో శివప్రసాద్ పాల్గొని ప్రతిభ కనబరిచి కిల వరంగల్ లో జరిగిన ప్రోగ్రాంలో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ జిల్లా కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు తెలిపారు. శివప్రసాద్ను మోడల్ స్కూల్ టీచర్లు హాస్టల్ సిబ్బంది తదితరులు అభినందించారు.

## పాఠశాలల్లో లిటిల్ టీచర్, గ్రూప్ రీడింగ్ విధానాన్ని ప్రోత్సహించాలి







**-విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి**

**ఉపాధ్యాయులు విద్యార్థులపట్ల సానుకూల వైఖరిని ప్రధర్శించాలి**

**-విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి**

**- డిఇఓ డాక్టర్ రవీందర్ రెడ్డి**

కురవి డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య):పాఠశాలల్లో లిటిల్ టీచర్ విధానాన్ని ప్రోత్సహించాలని డిఇఓ రవీందర్ రెడ్డి అన్నారు.శనివారం ఉమ్మడికురవి సీరోల్ మండలాల పాఠశాలలను ఆయన సందర్శించారు.అనంతరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల కొత్తూర్ -సి నందు నిర్వహించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి డిఇఓ రవీందర్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండాప్రతి రోజు హాజరు కావాలని ఆయన అన్నారు.నూటికి నూరు శాతం హాజరు ఉండాలని,గ్రూప్ రీడింగ్ విధానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల నోట్స్ లను పరిశీలించారు.విద్యార్థులను సబ్జెక్ట్ పరమైన అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.విధ్యార్థిని ,విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. లిటిల్ టీచర్ విధానం లో తరగతిలోని ప్రతీ విద్యార్థి నిర్ణీత సమయంలో ఒక అంశాన్ని ఎంచుకుని సహచర విద్యార్థులకు బోధించాలని ఆయన అన్నారు.దీని వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు సంబంధిత సబ్జెక్ట్ పట్ల భయం తొలిగిపోయి ఇష్టం కలుగుతుందని,విషయ సామర్థ్యం పెరుగుతుందని ఇది విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శిస్తూ వారినివెన్ను తట్టి ప్రోత్సహించాలని కోరారు, ప్రతీ విద్యార్థి చదవడం ,రాయడం లో ముందంజలో ఉండాలని వారిని అలా ఉండేలా చూడాలని ఆయన అన్నారు.ప్రతి రోజు స్లిప్ టెస్ట్ లు,చాప్టర్ పూర్తికాగానే చాప్టర్ టెస్ట్ లు నిర్వహించాలని,అలాగే పిల్లలతో ఆరోగ్యకరమైన సంబంధాలను కలిగి ఉండి వారి అభివృద్ధికి దోహద పడాలని సూచించారు. కాంపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల తో పాటు మధ్యాహ్న భోజనాన్ని భోజనం చేశారు.నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. కురవి మండలం మోదుగుల గూడెం ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో వారికి తెలియజేశారు. కార్యక్రమంలో సిరోల్ మండల విద్యాశాఖ అధికారి ఇస్లావత్ లచ్చిరాం నాయక్ ,ఏసిజి మందుల శ్రీరాములు, సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ప్రధానోపాధ్యాయురాలు అరుణ , ఉపాధ్యాయులు వీరన్న,సత్యనారాయణ, విద్యాసాగర్,రాజ్యలక్ష్మి,ముంతాజ్ బేగం,రహీముద్దీన్, బిక్షం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీతో సమీక్ష

## లాంఛనంగా ఆప్ ను ప్రారంభించిన ఎంపీడీవో అనిల్ కుమార్



ధర్మసాగర్ డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన కార్యాలయంలో శనివారం కమిటీతో సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారుల బృందం కమిటీతో కలిసి లాంఛనంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసమై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆప్ ను స్థానిక ఎంపీడీవో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీలో ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు గాను ప్రతి ఒక్క ప్రశ్నకు కమిటీ సభ్యులు లబ్ధిదారుల నుండి సమాధానం చెప్పాల్సి ఉంటుందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వము ద్వారా ఇల్లు నిర్మించుకున్నారా లేదా అన్న విషయం, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి పరిస్థితి, పైకప్పు ఎలా ఉంది, గోడల నిర్మాణం దేనితో చేశారు, వాటికి సంబంధించిన ఫోటోలు లబ్ధిదారుల ఇంటితో కలిపి ఫోటోలు ఇవ్వాల్సి ఉంటుంది అని తెలిపారు. దీంతో పాటుగా ఇంట్లో ఎంతమంది పెళ్లయిన వారు నివసిస్తున్నారు, వీరి ఆర్థిక పరిస్థితి పేదలా, నిరుపేదలా అన్న విషయం తెలియజేయాల్సి ఉంటుందని అన్నారు. ఇంటి నిర్మాణం కోసం స్థలం ఉందా ఉన్నట్లయితే సర్వే రిపోర్ట్ కూడా ఇవ్వాల్సి ఉంటుందని ఎంపీడీవో, కార్యదర్శులు స్పష్టంగా తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఏర్పడిన కమిటీలో కన్వీనర్ గా గ్రామ కార్యదర్శి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్ హెచ్ జి) నుండి ముగ్గురు సభ్యులు, గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ ఓసీ కులాల నుండి ఒక్కో సభ్యుడు ఉంటారని తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్ళకే కమిటీ సభ్యులతో పాటు స్వయంగా వెళ్లి ఆప్ ద్వారా వారి వివరాలను నమోదు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీ ఓ సయ్యద్ అఫ్జల్, కార్యదర్శి రమేష్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ లు తాజా మాజీ బొడ్డు అరుణకుమారి, రావుల వెంకటరెడ్డి, బొడ్డు లెనిన్ లతోపాటు మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్చంద్ర ప్రసాద్, మాజీ ఎంపిటిసి జాలిగపు లక్ష్మిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పట్టణ సుందరీకరణకు కట్టుబడి ఉంది

- మున్సిపాలిటీ సుందరీకరణకు నిధులు
- ప్రతిపాదలు సిద్ధం, త్వరలోనే అమలు
- పట్టణ అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలి
- అమృత్ భారత్ కింద రూ.25కోట్లు మంజూరు
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్



మరిపెడ,డిసెంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పడిన మరిపెడ పట్టణ అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్,కమిషనర్ కే. నరేష్ రెడ్డి నేతృత్వంలో జరిగిన మున్సిపాలిటీ పాలకవర్గం రివ్యూ మీటింగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు ప్రవేశ పెట్టిన తీర్మానాలను విని,నిధులు, వ్యయాల గురించి అడిగారు. పట్టణ అభివృద్ధికి,ప్రజల మౌలిక వసతుల కల్పనకు చేపట్టాల్సిన పనుల గురించి పాలక వర్గానికి వివరించారు. ఇటీవల టీయూఎఫ్ఐడీసీ నుంచి మంజూరైన రూ. 10కోట్ల నిధుల తాలూకా కలెక్టర్ ప్రతిపాదిత పనులను పరిశీలించారు.ప్రజలకు అత్యవసరమైయ్యే పనులు, కౌన్సిలర్లు అభ్యర్థనల మేరకు కొన్ని పనులను ఉన్నతాధికారులకు సదరు నిధుల కింద మంజూరు చేసేలా ప్రతిపాదనలు రూపొందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనంతరం తీర్మానాలు విని పాలకవర్గం అపోస్ చేసిన పలు పనులను పున:పరిశీలించాలని కమిషనర్ కే.నరేష్ రెడ్డికి సూచించారు.మున్సిపాలిటీ కి అవసరమైన యంత్రాల కొనుగోలుగు ప్రతిపాదనలు రూపొందించాలి సూచించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాల సుందరీకరణకు కట్టుబడి ఉందని,అందులో భాగంగానే పట్టణానికి అవసరమైన పనులను చేపట్టేందుకు టీయూఎఫ్ ఐడీసీ నుంచి రూ. 10కోట్లు మంజూరు చేసిందన్నారు.సంబంధిత పనులు ప్రతిపాదనలో ఉన్నాయని,త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు.అంతే కాకుండా వచ్చే 40ఏళ్లలో పట్టణ పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తాగు నీటి సమస్య రాకుండా అమృత్ భారత్ కింద రూ. 25కోట్లు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.ఈ నిధులతో మున్సిపాలిటీ పరిధిలో నూతన ట్యాంకులు,పైప్ లైన్ ఏర్పాటు చేసి భవిష్యత్ అవసరాలు తీర్చనున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో పట్టణాన్ని అన్నివిదాల అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు రేఖ లలితా వెంకటేశ్వర్లు,పానుగోతు సుజాత వెంకన్న,కౌసళ్య గణేష్,బోడ సునితా,ఎడెల్లి పరశురాములు,బయ్య భిక్షం,కిషన్,హతిరాం, ఊరుగొండ శ్రీనివాస్,కో ఆప్షన్లు షేక్ మక్సూద్,షేక్ ఖైరున్ ఉన్నీసా బేగం, విద్యుత్ ఏఈ పావని, మున్సిపాలిటీ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సీఎం కప్పు క్రీడలు







ధర్మసాగర్ డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీఎం కప్ క్రీడల పోటీలు ధర్మసాగర్ మండలం లోని అన్ని గ్రామాల్లో శనివారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంపీడీవో అనిల్ కుమార్ ఈ క్రీడలను లాచంనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మైదానంలో వాలీబాల్, కోకో, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులుదేశించి ఎంపిడివో మాట్లాడుతూ క్రీడలు అంటే శారీరక ,మానసికోల్లాసం కల్పించే విధంగానే ఉండాలని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సర్వ సహజమని గెలిచిన ,ఓడిన విద్యార్థులు సంతోషంగా ఉండి ఐక్యమత్యాన్ని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఐకమత్యంతో ఉంటేనే జట్టు గెలుపొంద గలుగుతున్న విషయం మనం గుర్తించి ఐకమత్యాన్ని పెంపొందించడానికే ఇలాంటి క్రీడలు ప్రభుత్వాలు నిర్వహిస్తాయని అన్నారు. ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్పు పోటీలు ఘనంగా నిర్వహించుకోవాలని దానికి క్రీడాకారులంతా ఐక్యతతో ఉండి ఉపాధ్యాయులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ మురళి, ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ ధర్మ ప్రకాష్, ఎంపీ ఓ సయ్యద్ అఫ్జల్, పంచాయతీ కార్యదర్శి రమేష్ లతోపాటు కళాశాల సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు , పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పురుషులు కుటుంబ నియంత్రణలో ముందుండాలి



హనుమకొండ డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య)ఎటు వంటి అపోహలకు లోనవకుండా వేసక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కు పురుషులు ముందుకు రావాలని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డాక్టర్ ఏ అప్పయ్య తెలియచేశారు. వేసక్టమీ అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవ%శీ% లో భాగ%శీ%గా హసన్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులకు కోత కుట్టు లేని ఎన్ ఎస్ వి ఆపరేషన్ చాలా తేలికనైనదని ఆపరేషన్ ముందుకు రావడం భర్త గా బాధ్యత అని ఆయన అన్నారు. కొత్తగా పెళ్లయిన దంపతులు అలాగే మొదటి సంతానం తర్వాత కనీసం మూడు సంవత్సరాల వ్యవధి ఉండేలా దంపతులను ప్రోత్సహించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది గృహ సందర్శన సమయంలో అలాగే పిహెచ్సి లకు వచ్చినప్పుడు కోత కుట్టు లేని ఎన్ ఎస్ వి ఆపరేషన్ గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎండి యాకుబ్ పాషా మాట్లాడు తూ శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతు లలో కోత, కుట్టు లేని ఎన్ఎస్ వి ఆపరేషన్ చాలా సులువైనదని దీనివల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆపరేషన్ తదనంతరం కూడా అంతకుముందు ఎలాగైతే తమ పనులు చేసుకునే వారు అదే విధంగా కొనసాగించవచ్చునని, పురుషులు ఆపరేషన్ కొరకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఇతరులను కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ శిబిరం లో (32)పురుషులకు కోత, కుట్టు లేని వ్యాసక్తి మీ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాజు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ భార్గవ,డాక్టర భరత్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, ఎస్ ఓ ప్రసన్న కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టీ మాధవరెడ్డి, పిహెచ్ఎన్ మెరీనా, హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ లచ్చు , రూతమ, హెల్త్ అసిస్టెంట్లు సంతోష్, నాగయ్య,స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం లు, ఆశాలు పాల్గొన్నారు.

# శివనామ స్తోత్ర 100 ప్రతులను శృంగేరి పీఠానికి చేరవేత



పర్వతగిరి ( డిసెంబర్ 7 )సూర్య న్యూస్ పర్వతగిరి మండల కేంద్రంలో వేణుగోపాలస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం శివనామం రామనామం వ్రాసిన ప్రతులను శృంగేరి పీఠానికి పంపిస్తున్నట్లు తెలిపారు. శృంగేరీ పీఠం జగద్గురువులు శ్రీమత్ పరమహంస పరివ్రాజ్యకాచార్య వర్యులు మహా సన్నిధానం వారు శ్రీ శ్రీభారతీ తీర్థ మహాస్వామి మరియు జగద్గురు శంకరాచార్య వారి ఆశీస్సులతో భారత దేశం మొత్తం శివ నామం మరియు రామనామం ప్రతులు వంద కోట్లు లిఖించి, శృంగేరిలో నిర్మించబోయే రామాలయంలో ఇవి నిక్షిప్తం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ మహోద్యమాన్ని తలపెట్టారు. కావునా సకల జనులు అంతా ఈ రామ నామ, శివ నామ ప్రతులను వ్రాసి పంపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలతి సోమేశ్వర్ భక్తులు పద్మజ సుహాసిని కృష్ణవేణి సముద్రాల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## దళిత పారిశ్రామికవేత్త కొడాముంజ మహేందర్ కు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సన్మానం



భీమదేవరపల్లి డిసెంబర్ 7 మేజర్ న్యూస్ మాదిగ జాతిలో పుట్టి అతి దరిద్రరేఖకు దగ్గర్లో ఉన్నటువంటి కొడుముంజ మహేందర్ కుటుంబం పూట గడవని పరిస్థితిలో ఉన్న సమయంలో మహేందర్ బావ సహాయంతో నంగునూరులో వెల్డింగ్ షాప్ లో వర్కర్ గా చేరి అక్కడి నుంచి కరీంనగర్లో జగిత్యాల్లో వ్యవసాయ పనిముట్లు చేస్తూ తన కుటుంబాన్ని పోషించు కొవడం జరిగింది అదే సమయంలో తన తమ్ముని పాలిటెక్నిక్ ఉన్నంత చదువులు చదివించి సాఫ్ట్వేర్ ఉద్యోగి గా తయారు చేయడం జరిగింది ఇంకా వర్క్ షాప్ లో కూలిగా ఎంత కాలం పని చేయాలని ఒక ఆలోచనతో హుస్నాబాద్ లో 5000 రూపాయలు తో వెల్డింగ్ షాపు పెట్టుకొని వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్ టేలలు వాటర్ ట్యాంకులు తయారు చేసుకుంటూ తన జీవితంలో ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని హైదరాబాద్ జీడిమెట్లలో రోటవేటర్ తయారీ కంపెనీ పెట్టడం జరిగింది అదేవిధంగా వ్యాయుమం చేసే మిషన్ తయారుచేసి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు సప్లై చేయడం జరిగింది గత వారం రోజుల క్రితం బిక్కి సంస్థ టీ హబ్ లో ఉత్తమ పారిశ్రమికవేత్త గా అవార్డు ఇవ్వడం జరిగింది వ్యవసాయ పనిముట్లు వ్యాయామ మిషినర్స్ కంపెనీ పెట్టడం వల్ల కొంత మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన మహేందర్ కి హర్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా పెద్ద పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఇక్కడి మండల ప్రజా సంఘ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్సై ముల్కనూరు సాయి బాబు జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య మరియు ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్న సుధాకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి వంగర మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్ కండె రమేష్ కంది చక్రపాణి కంటే సంజీవ్ కడారి బాబు అంబాల చక్రపాణి కొమ్ముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలి ఏడాది విజయవంతంగా పూర్తి





హనుమకొండ డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ఆవరణలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన పశ్చిమ ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యా , ఏమ్మెల్సి బస్వరాజు సారయ్య , ఏమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి,కె ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర హజ్ యాత్ర చైర్మన్ కుసుర్ పాషా, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కుచన రవళి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,డివిజన్ అధ్యక్షులు,పార్టీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, సోషల్ మీడియా కార్యకర్తలు, కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గా ఎన్నిక లో, ప్రజా ప్రభుత్వ ఏర్పాటు లో కీలక భూమిక పోషించిన డివిజన్ అధ్యక్షులను,కాట్పొరేటర్లను, నాయకుల ను ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూఈ విజయోత్సవ సభ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితం.మీ శ్రమ ఫలితమే నేడు మన ప్రజా ప్రభుత్వ ఏర్పాటు. పదేళ్లలో ఏమీ చేయకున్నా గొప్పలు చెప్పుకుంటున్న నేతలకుగడిచిన సంవత్సర కాలం లో అన్ని రంగాల్లో నగరాన్ని అభివృద్ధి చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉందని సగర్వంగా తెలియజేసేందు కే ఈ విజయోత్సవ సభ.పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో అవమానాలు,కేసులు, దెబ్బలు తిన్నారు.అధికారం లోకి రాగానే కష్టపడ్డ నేతలకు పదవులు ఇవ్వాలని చూసిన క్రమంలో వారిపైన ఉన్న కేసుల కారణంగా ఎలాంటి అర్హత లేదని చెప్పడం చాలా బాదేసింది. స్వలాబాల కోసం పెట్టిన కేసులు కాదవి,పార్టీ కార్యక్రమాల లో నాటి అధికార పార్టీ వైఖరిని ఎత్తిచూపినందుకు వచ్చినవి.పదవులు రాకపోవడం వలన చాలా బాధేస్తుంది.పార్టీ కోసం జెండా పట్టుకుని నడిచిన వాళ్ళకి పదవులకు రాకపోవడం వలన చాలా నష్టపోతున్నారు.గత పదేళ్లలో కక్షపూరితంగా పెట్టిన కేసులను తొలగించాలని ముఖ్యమంత్రి ని ఈ వేదిక ద్వారా కోరుతున్నా.సభ పై సన్మానం చేసుకున్న వాళ్లే కాదు.ఇంకా చాలామంది నాయకులు పార్టీ కోసం కష్టపడ్డారు వాళ్లందరికీ నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.

నా జీవిత కాలం లో రాజకీయంగా ఎవరికైనా రుణపడి ఉన్నానంటే అది కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.రాజేందర్ రెడ్డి కి అన్యాయం జరుగుతుందని ఈ ఎన్నికల్లో తప్పకుండా టికెట్ ఇచ్చి గెలిపించాలని వారు కోరుకున్నారు,నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించారు. నా ఒక్కడి కృషి కాదు జిల్లా ఎమ్మెల్యేలు సమిష్టి కృషి ఫలితమే నేడు జిల్లాల కు వరాలు వచ్చాయి.

ప్రతి సారి ముఖ్యమంత్రి ని అందరం ఐకమత్యంగా వెళ్లి కలసి జిల్లాకు నిధులను తెచ్చుకోగలిగినామీ భాధ్యతగా నన్ను గెలిపించారు,నావంతుగా గడిచిన ఏడాది కాలం నిధులు,అభివృద్ధి అంటూ నగర రూపురేఖలు మార్చుకున్నాం.రేపటి నుంచి పార్టీ కోసం కష్టకాలం లో నిలబడ్డ ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటున్న. రానున్న ఆరు నెలల్లో దశల వారీగా పదవులను భర్తీ చేసే పనిలో ఉంటా.కొందరి కి నోటి దురద వలన ఓపిక పట్టే పరిస్థితి లేక అవాక్కులు చేస్తున్నారు. నన్ను వ్యక్తిగతంగా దూషిస్తే సర్దుకుని పోతాకాని, పార్టీకి కళంకంగా వ్యవహరిస్తే సహించేది లేదు.అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీ నేతలు పిచ్చి లేసినట్టు ప్రతిసారి విమర్శల లో నిమగ్నం అవుతున్నారు.మంత్రి సురేఖ అక్క మీద మాట్లాడిన ఎదవలను చెప్పుల తో కొట్టాలి.ఒక ఆడ మంత్రిని పట్టుకుని ఇలాంటి మాటలు మాట్లాడితే సహించేది లేదు. ఆరు పథకాల పై బీజేపీ పార్టీలు చేస్తున్న ప్రచారానికి సూటి ప్రశ్న.మీరు పదేళ్లు గా అధికారం లో ఉన్నారు కదా ఖాజీపేట డివిజన్ చేయండి,కోచ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయండి. ఇవన్నీ చేతకాక,చావలేక ఏడాది లోపే అన్ని అయిపోయి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు అని విమర్శించడం సిగ్గుగా లేదా. డబుల్ ఇంజన్ సర్కార్ అని మాటలు చెప్పుకుంటూ తిరుగుతూ కాలయాపన చేస్తున్నారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ కి పోయి కేంద్రాన్ని ఒప్పించి నిధులను తెచ్చుకుంటుంటే మీ కళ్ళు ఒరువడం లేదు.జైలు కు పోవాలని కుతూహలం తో పోలీస్ అధికారులపై దుశ్చర్యలు చేస్తున్న బి ఆర్ ఎస్ నేతలు. మీరు పదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి ఇప్పుడు కనీస సూచన ప్రాయమైన ప్రతిపక్ష పాత్ర కూడా పోషించలేక పోతున్నారు. చేసిన తప్పులకు పోలీస్ శాఖ కేసులు పెడితే లిక్కరు కేసులో పోయి వచ్చిన కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించనట్టు ఉంది. ఏడాది కాలం లో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.రానున్న రోజుల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరి ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా.

# పెళ్లి వేడుకకు సిద్ధంగా ఉండే శిరోజాలను పొందండి

**పెళ్లి వేడుకకు సిద్ధంగా ఉండే శిరోజాలను పొందండి**

**ప్రతీ వేడుక అలంకరణకు మృదువైన, సులభ నిర్వహణకు వీలయ్యే**

**మరియు పరిపూర్ణమైన దాన్ని పొందండి!**

హైదరాబాద్, డిసెంబర్ 07 , మేజర్ న్యూస్పెళ్లిళ్ల సీజన్ వచ్చేసింది, మెరిసిపోవాలనుకునేది వధువులు మాత్రమే కాదు! తోడిపెళ్లికూతురు మొదలు కొని స్నేహితులు మరియు కుటుంబ సభ్యుల వరకు ప్రతి ఒక్కరు కూడా. అంతా ఎంతో ఆకర్షణీయంగా కనిపించాలని కోరుకుంటారు. సంగీత్, మెహెందీ, గ్రాండ్ రిసెప్షన్ వంటి కార్యక్రమాల నేపథ్యంలో మీరు మీ శిరోజాలను జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఎందుకంటే, ఫ్యాషన్ స్టేట్‌మెంట్ చేయడానికి మీ కేశాలంకరణ కంటే ప్రత్యేకమైన మంచి మార్గం మరొకటి లేదు.వివాహ వేడుకల్లో మీ శిరోజాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా స్టైల్‌గా చేయడానికి, అది మృదువుగా, సరైన విధంగా నిర్వహించదగినదిగా ఉండటం చాలా అవసరం. అయితే, శీతాకాలం రావడం, రకరకాల కార్య క్రమాల కోసం స్టైలింగ్ సాధనాలను ఉపయోగించడం వలన, మీ జుట్టు




పొడిబారడం, చిట్లిపోవడానికి దారితీసే అదనపు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. వేడుకలు దగ్గరపడుతున్న కొద్దీ, మీ జుట్టుకు అదనపు జాగ్రత్తలు తీసు కోవడం చాలా ముఖ్యం. అందుకోసం క్రమం తప్పకుండా చేసే సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్‌కు మించింది లేదు. దాని కంటే ఏదీ మెరుగ్గా పని చేయదు. మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నందున, మీ జుట్టుకు పని చేసే పదార్థాలతో ఒకదాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా యొక్క కండిషనింగ్ పవర్, కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ పోషణను మిళితం చేసి చింపిరిని నియంత్రించడానికి, మీ జుట్టును మృదువుగా చేయడానికి జిడ్డు లేని సరళమైన ఎంపిక.అలోవెరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగా చొచ్చుకుపోవడానికి వీలు కల్పిస్తుందిలి (డిస్‌క్లెయిమర్- బేసిస్ టెక్నికల్ స్టడీ). అది మీ జుట్టును మృదువుగా చేస్తుంది మరియు మీరు చింపిరిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలోవెరా మీ జుట్టు యొక్క మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందింది. దాన్ని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క తీవ్రమైన పోషణ, అలోవెరా కండిషనింగ్ ప్రయోజనాలు చింపిరిని నియంత్రించడంలో మీకు సహాయపడతాయి, ఫలితంగా మృదువైన, నిర్వహించదగిన జుట్టు ఏర్పడుతుంది. ఇది మీకు కావలసిన విధంగా, అత్యంత సులభంగా మీ జుట్టును స్టైల్ చేయడానికి మరియు ధరించడానికి మీకు స్వేచ్ఛను ఇస్తుంది.చిట్కా: మీరు హెయిర్ ఆయిల్‌ను వారానికి 2-3 సార్లు అప్లై చేయవచ్చు. దీన్ని మీ తలపై సున్నితంగా మసాజ్ చేయండి మరియు మీ జుట్టు కొనల వరకు రాయండి, శిరోజాలను కడిగే ముందు కేవలం 30 నిమిషాలు అలా వదిలేయండి.మృదువైన, నిర్వహించదగిన జుట్టుతో, మీరు ఏదైనా వేడుకకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు! సంగీత్‌లో సొగసైన అప్‌డోస్ నుండి మెహెందీ కోసం ఉల్లాసభరితమైన బ్రెయిడ్స్ వరకు, మీ జుట్టు ప్రతి వేడుక శైలికి అనుగుణంగా ఉంటుంది. కాబట్టి, వివాహ సీజన్ ప్రారంభమయ్యే ముందు, కొబ్బరి, అలోవెరా యొక్క కచ్చితమైన కలయికతో మీ జుట్టుకు ఈ ప్రభావవంతమైన రొటీన్ చేయండి. మీ జుట్టును పరిపూర్ణంగా స్టైల్ గా ఉంచడానికి సిద్ధంగా ఉండండి.